భావి కాస్త్రం

-స్టాలిన

894.822
స్టాలిన్-భావి
1964

మార్క్సిజమూ -
భాషాశాస్త్ర సమస్యలు

C.6924

రచన : జె.వి. స్టాలిన్



విశ్వవైతాళికుడు

(స్టాలిన్ మహాశయుని మరణవార్త విని)

జంధ్యాల పాపయ్యశాస్త్రి

1953లో మార్చి 5 ఆయన మరణవార్త విన్నంతనే తెలుగు సాహిత్యంలో కరుణశ్రీగా పేరుపొందిన జంధ్యాల పాపయ్యశాస్త్రి స్టాలిన్ నాయకత్వాన్ని, కృషిని ప్రశంసిస్తూ వ్రాసిన ఈ కవిత స్టాలిన్ ఔన్నత్యాన్నికీ ఆనాటి మేధావులపై ఆయన ప్రభావానికీ నిదర్శనం.

స్తంభించింది అకస్మాత్తుగా
జగత్తంతా ఒక్కక్షణం
జారింది లోకం చెక్కిళ్లపై
గోరువెచ్చని అశ్రుకణం

నిలబడింది నిమేషకాలం
నిర్నిమేషంగా ఓల్గానది
కరిగినీరై గట్లుతెంచుకొని
పారలిపోయింది జనతాహృది

తలవేంచేసింది దీనంగా
మౌనంగా అరుణపతాకం
సమర్పించింది శ్రద్ధాంజలి
సమస్త ప్రజానీకం
కలాన్ని చుట్టుకొని ముందుకు
కదలలేకున్నది కవిత

జాలిగా నిట్టూర్చింది
శాంతి పొడిలో మాన్పవత

పదేపదే కదలనే
కదలదా పెదవుల జంట
పదేపదే మ్రోగనే
మ్రోగదా గుడిలో గంట
కదలక కదలక కదిలిందో
ప్రపంచమంతా నిశ్శబ్దం
మ్రోగక మ్రోగక మ్రోగిందో
ముందుకు సాగుతుంది శతాబ్దం

ఆయన వెలిగించిన ఆశాజ్యోతి
అడ్డగిస్తుంది అశాంతిని
ఆయన ఆలపించిన క్రాంతిగీతి
ప్రసరిస్తుంది ప్రశాంతిని

రైతుకు పట్టంకట్టిన
రష్యా భాగ్యవిధాత అతడు
కూలీకి కిరీటం పెట్టిన
స్టాలిన్ మహానేత యతడు.

ACC 9962

ఉదయశ్రీ 45 భాగం, 45 సంపుటం సెప్టెంబర్, 79 సంచికలో

మార్క్సిజం : భాషాశాస్త్ర సమస్యలు[1]

భాషాశాస్త్రానికీ, ప్రత్యేకంగా, భాషాశాస్త్రంలో మార్క్సిజానికీ సంబంధించిన సమస్యలపై నా అభిప్రాయాన్ని పత్రికాముఖంగా వెలువరించవలసిందని కొంతమంది కామ్రేడ్సు కోరారు. నేను భాషాశాస్త్ర కోవిదుణ్ణి కాకపోవడంచేత, బహూశా ఆ కామ్రేడ్సుని సంపూర్ణంగా సంతృప్తిపరచలేను. అయినా యితర సామాజిక శాస్త్రాల్లో లాగానే భాషాశాస్త్రంలో కూడ మార్క్సిజానికి ప్రత్యక్షసంబంధం వుండటంవల్ల నాకూ ప్రత్యక్ష సంబంధమున్నది. అందుచేతనే కామ్రేడ్సు అడిగిన అనేక ప్రశ్నలకు సమాధానమివ్వడానికి పూనుకున్నాను.

ప్రశ్న : భాషను పునాదిమీది కట్టడం (ఉపరితలం) అనటం సరైనదేనా?

జవాబు : కాదు, ముమ్మాటికీ కాదు.

సమాజం అభివృద్ధి పొందుతూ వున్నప్పుడు ఆయా ప్రత్యేకదశల్లో వుండే సామాజిక ఆర్థికవిధానం పునాది అవుతుంది. రాజకీయాలకు, న్యాయశాస్త్రానికి, మతానికి, కళకు, తత్వశాస్త్రానికీ సంబంధించిన సామాజిక భావాలు, వీటికి సంబంధించివుండే రాజకీయ సంస్థలు, న్యాయవ్యవస్థలూ వగైరా కట్టడం (ఉపరితలం) అవుతాయి.

ప్రతి పునాదికీ దానికి తగిన కట్టడం వుంటుంది. ఫ్యూడల్‌విధానం యొక్క పునాదికి దానికి అనుగుణమైన కట్టడం వుంది. ఫ్యూడల్ రాజకీయాలు, ఫ్యూడల్ చట్టాలు వగైరాలే ఆ కట్టడం. అలాగే పెట్టుబడిదారీపునాదికీ, సోషలిస్టుపునాదికీ కూడ వాటి కనుగుణమైన కట్టడాలున్నాయి. ఆ పునాదిని అసలే తీసేస్తే, కట్టడం కూడ కూలిపోతుంది. కొత్త పునాదిని వేయగానే దానికి తగిన కట్టడం తయారౌతుంది.

ఈ దృక్పథంతో చూచినపుడు భాష కట్టడం కానే కాదు. అది మౌలికంగా కట్టడం కంటే భిన్నమైనది. ఉదాహరణకు రష్యన్ సమాజాన్నీ, రష్యన్ భాషనూ తీసుకుని చూద్దాం. రష్యాలో గత ముప్పైఏళ్ళలోనూ పాత పెట్టుబడిదారీ పునాది నిర్మూలించబడి దాని స్థానే కొత్త సోషలిస్టు పునాది నిర్మించబడింది. దాంతో పాత పెట్టుబడిదారీ పునాదిమీద కట్టబడిన కట్టడం కూడా కూలిపోయింది. సోషలిస్టు పునాదికి అనుగుణమైన కొత్తకట్టడం నిర్మించబడింది. పాత రాజకీయ, న్యాయవ్యవస్థలు వగైరాపోయి, కొత్త సోషలిస్టుసంస్థలు వచ్చాయి. అయినా రష్యన్‌భాష మాత్రం అక్టోబరువిప్లవానికి పూర్వం ఎలా వుండేదో యివ్వడూ, ప్రధానంగా అలానే వుండిపోయింది.

ఈ దశలో రష్యన్‌భాషలో వచ్చిన మార్పులేమిటో చూద్దాం. రష్యన్‌భాషలోని పదజాలంలో కొంతవరకు మార్పు వచ్చింది. అంటే కొత్త సోషలిస్టుఉత్పత్తి విధానం, కొత్త ప్రభుత్వయంత్రాంగం, కొత్త సోషలిస్టునంస్కృతి, కొత్తనమాజం, కొత్త నీతినియమాలు ఏర్పడటంతోనూ, టెక్నాలజీ - సైన్సు అభివృద్ధి అవడంతోనూ వాటితోబాటు కొత్తపదాలు, కొత్త పదప్రయోగాలు రష్యన్‌భాషలో వచ్చి చేరాయి. అనేక మాటలకూ, పద ప్రయోగాలకూ భావార్థమే పూర్తిగా మారిపోయింది. వాడుకలోలేని కొన్ని మాటలు అసలే వదలివేయబడ్డాయి. పెట్టుబడిదారీ పునాది పోయిన తర్వాత కూడా భాషకు ఆధారభూతమైన రష్యన్‌భాషలోని మూలపదసంపదనూ, వ్యాకరణ స్వరూపాన్నీ తీసేసి, వాటిస్థానంలో కొత్త మూలపదజాలాన్నీ, కొత్త వ్యాకరణ స్వరూపాన్నీ ఏర్పాటు చేయలేదు. పెద్దమార్పేమీ లేకుండానే, ఆధునిక రష్యన్‌భాషకు పునాదిగా, అవి అలానే వుండిపోయాయి.

ఇంకాచూద్దాం. వునాదినుంచే కట్టడం బయలుదేరుతుంది. అంతమాత్రంచేత కేవలం వునాదిని ప్రతిబింబించడమే కట్టడం కర్తవ్యం అనుకోడానికిగానీ, ఆ పునాదిని, ఆ వర్గాలను, ఆ విధానాన్ని గాలికి వదిలేసి తాను వుపేక్ష వహిస్తుందనుకోడానికిగానీ వీల్లేదు. దానికి పూర్తి విరుద్ధంగా జరుగుతుంది. ఆ కట్టడం ఒక రూపం తీసికోగానే పెద్దబలమైన శక్తిగా తయారౌతుంది. పునాది ఒక స్వరూపం తీసికొని గట్టివడేటట్టుగా చేస్తుంది. పాత వునాదినీ, పాత వర్గనంబంధాలనూ ధ్వంనం చేయడంలో కొత్తవర్గతికి నర్వవిధాలా నహాయపడుతుంది.

ఇంతకుమించి యింకోవిధంగా జరగడానికికూడా వీల్లేదు. ఎందుకనంటే, కట్టడం పునాదిచేతనే పునాదికి నేవచేయడానికే నిర్మించబడింది. క్రుంగిపోయిన పాతపునాదినీ, పాతకట్టడాన్నీ ధ్వంసంచేయడానికీ, నూతన స్వరూపం తీసికోవడంలో తనకు నహాయపడటానికీ, తాను గట్టిపడటానికీ బాగా తోడ్పడుతుందనే పునాది, కట్టడాన్ని నిర్మించుకుంటుంది. కట్టడం తన నహాయక పాత్రను వదిలేసి, పునాదిని కాపాడకుండా వుపేక్షించే స్థితికి దిగజారి, వివిధ వర్గాలయెడ నమానమైన దృక్పథం వహించడం మానేసినప్పుడు తన స్వభావాన్ని వదలుకొని, తన అస్తిత్వాన్నే కోల్పోతుంది.

ఈ దృష్టితో చూచినప్పుడు కట్టడంకంటే భాష పూర్తిగా విభిన్నమైనదని నుస్పష్టం. అందుచేత భాష యీ పునాదినుంచో - ఆ పునాదినుంచో, లేక నిర్దిష్ట నమాజంలోని పాత - కొత్త పునాదులనుంచో నిర్మించబడింది కాదు. వందల యేళ్ళ నామాజిక చరిత్రనుంచీ, అనేక పునాదుల చరిత్రనుంచీ భాష పుడుతోంది. వందలకొద్దీ తరాలపాటు కష్టపడి, మొత్తం నమాజమూ, నమాజంలోని నర్వవర్గాలూ

భాషను ఏర్పర్చుకున్నాయి గాని, ఏ ఒక ప్రత్యేకవర్గమో దాన్ని సృష్టించలేదు. మొత్తం సమాజంయొక్క, సమాజంలోని సర్వవర్గాల యొక్క అవసరాలు తీర్చుకోవడానికై భాష నృష్టించబడిందిగాని, ఏ ఒక్క వర్గం కోసమూ కాదు. ఇందుకనే సమాజానికంతకీ ఒకే రకంగా వుండేటట్టూ, సమాజంలోని వాళ్ళందరికీ సమిష్టిగా వుండేటట్టూ ప్రజాభాషగా సృష్టించబడుతూ వచ్చింది. ఈ దృష్టితో చూస్తే ప్రజల వ్యవహార నిర్వహణకైన సాధనంగా భాషయొక్క సహాయకపాత్ర సమాజానికంతకీ, సమాజంలోని వర్గాలకన్నిటికీ సమంగానే వుంటుందిగాని, యితర వర్గాలకు హానికలిగించేందుకై ఏ ఒక వర్గానికో తోడ్పడటంగా ఉండదు. చచ్చిపోతున్న పాతవిధానానికీ - అప్పడప్పడే తలెత్తుతున్న కొత్తవిధానానికీ, పాత పునాదికీ - కొత్తపునాదికీ, దోపిడీచేసేవానికీ - దోపిడీ చేయబడేవానికీ ఒకేరకంగా భాష ఎలా సహాయపడగలదో పై వివరణ ద్వారా స్పష్టమౌతున్నది.

రష్యన్ భాష, అక్టోబరు విప్లవానికి పూర్వం రష్యన్ పెట్టుబడిదారీ వ్యవస్థకూ, రష్యన్ బూర్జువా సంస్కృతికీయెలా వుపయోగపడిందో, అలాగే, యివ్వాళ రష్యన్ సమాజంలోని సోషలిస్టు వ్యవస్థకూ, సోషలిస్టు సంస్కృతికీకూడ వుపయోగపడుతున్నది.

ఆయా జాతుల పాత బూర్జువా విధానాలకన్నిటికీ సహాయపడి, అలానే కొత్త సోషలిస్టు విధానానికి కూడా సహాయపడుతున్న యుక్రెయిన్, బైలో రష్యన్, వుజ్‌బెక్, కజక్, జార్జియన్, ఆర్మీనియన్, ఎస్తోనియన్, లాట్వియన్, లిథూనియన్, మోల్డావియన్, తాతార్, అజర్‌బైజాన్, బాష్‌కిర్మీనియన్, టర్క్‌మీనియన్ మొదలైన వివిధ సోవియట్ జాతులకు చెందిన భాషల విషయంలో కూడా యింతే.

ఇంతకంటే మరోవిధంగా జరగడానికి కూడా వీల్లేదు. ప్రజలమధ్య వ్యవహార నిర్వహణకైన సాధనంగా సమాజానికంతకీ సహాయపడటానికి, వర్గ విచక్షణ లేకుండా సామాజికులకందరికీ సమంగా తోడ్పడడానికి భాష సృష్టించబడింది. భాష మనుగడ కూడా అందుకే. ప్రజలకందరికి ఉపయుక్తంగా వున్న యీ పంధానుంచి భాష పెడదారి తొక్కుతుందా? సమాజంలోని యితర వర్గాలకన్నిటికీ వాని కలిగిస్తూ, ఏదో ఒక సామాజిక మూకకు మాత్రమే సహాయపడటానికి భాష సంసిద్ధమౌతుందా? అలా చేస్తే భాష తన స్వభావాన్నే కోల్పోతుంది. సమాజంలో వ్యవహార నిర్వహణకైన సాధనం కాకుండా పోతుంది. ఏదో ఒక ముఠాకు చెందిన అప్రభంశభాషగా తయారౌతుంది. అధోగతికి దిగజారిపోతుంది. తన అస్తిత్వాన్నే కోల్పోయి అదృశ్యమౌతుంది.

అందుచేత భాష కట్టడానికి పూర్తిగా విభిన్నమైనదే. పోతే భాషను ఉత్పత్తి

సాధనాలతో మాత్రం పోల్చవచ్చు. భాషలాగానే ఉత్పత్తి సాధనాలు కూడా - అంటే యంత్రాలు, ఈ వర్గం ఆ వర్గం అనే విచక్షణ లేకుండా పెట్టుబడిదారీ వ్యవస్థకూ, సోషలిస్టు వ్యవస్థకూ కూడా సమంగానే సహాయపడుతుంటాయి.

ఇంకా చూద్దాం. నిర్దిష్టమైన ఆర్థిక పునాది అమల్లో వున్న ఒక చారిత్రక సమయంలో కట్టడం తయారౌతుంది. అందుచేత ఆ పునాదినాశనమై కనపడకుండాపోగానే, ఆ కట్టడం కూడా నశించిపోతుంది.

భాష విషయంలో అలా కాదు. భాష యుగయుగాల చారిత్రక గమనంలో వుత్పన్నమౌతుంది. ఆ కాలక్రమంలోనే ఒక నిర్దిష్ట స్వరూపం తీసికొని, పరిపుష్టమౌతుంది. అభివృద్ధి పొందుతూ, మెరుగులు తేలుతుంది. అందుచేత ఏ పునాదికన్నా, కట్టడంకన్నా కూడా భాష ఎక్కువకాలం జీవిస్తుంది. ఒక పునాది, దాని కట్టడమేకాకుండా అనేక పునాదులు, వాటి కట్టడాలు రూపొంది నాశనమైపోతున్నా చారిత్రక్రమంలో వాటికి సంబంధించిన భాష, భాషాస్వరూపమూ నాశనమై పోవడంగానీ, కొత్త పదసంపద, కొత్త వ్యాకరణస్వరూపమూ కల్గిన భాష బయలుదేరడంగానీ, జరగలేదు.

పుష్కిన్ చనిపోయి వందేళ్ళు దాటింది. ఈ వందేళ్లలోనూ రష్యాలో ప్యూడల్, పెట్టుబడిదారీ వ్యవస్థలు రెండు పోయి మూడోది సోషలిస్టు వ్యవస్థ ఏర్పడింది. అంటే రెండు పునాదులు కట్టడాలతో సహా కూల్చివేయబడ్డాయి. కొత్త కట్టడంతో కొత్త సోషలిస్టు పునాది ఏర్పడింది. అయినా, రష్యన్‌భాషలో మాత్రం యీ వందేళ్లలోనూ ముఖ్యమైన మార్పేమీ రాలేదు. ఇవ్వాళ్టి రష్యన్ భాషకీ, పుష్కిన్ కాలంనాటి భాషకీ బహు స్వల్ప భేదం మాత్రమే కనపడుతోంది.

ఈ వందేళ్లలోనూ రష్యన్ భాషలోవచ్చిన మార్పులేమిటి? రష్యన్ పదజాలంలో చాల కొత్తపదాలు వచ్చి కలిశాయి. వాడుకలో లేని పదాలు ఎన్నో పదజాలం నుంచి తీసేయబడ్డాయి. చాలా పదాల అర్థాలు మారాయి. వ్యాకరణ స్వరూపం మెరుగుపడింది. అయినా పుష్కిన్ కాలంనాటి భాషాస్వరూపం, వ్యాకరణస్వరూపం, మూలపదసంపద ఆధునిక రష్యన్‌భాషకు పునాదిగా అలాగే వుంచబడ్డాయి.

ఇది తేలికగా తెలుసుకోగల విషయమే. కట్టడం విషయంలో మామూలుగా జరుగుతున్నట్టే, ప్రతి విప్లవానంతరమూ భాషాస్వరూపాన్నీ, వ్యాకరణపద్ధతినీ, మూల పదసంపదనూ నిర్మూలించి, కొత్త భాషను ఏర్పరచుకోవాల్సిన అవసరం ఏముంది? "నీళ్ళు", "నేల", "కొండ", "అడవి", "చేప", "మనిషి", "వెళ్లు", "చేయు", "పండించు", "వ్యాపారంచేయు" మొదలైనవాటిని నీళ్ళు, నేల, కొండ మొదలైన పేర్లతో పిలవకుండా,

మరో రకంగా పిలవడంలో లక్ష్యం ఏమిటి . భాషలో పదాల మార్పిళ్లూ, వాక్యంలో వదాల కూర్పులూ, ఇవ్వడున్న వ్యాకరణాన్నిబట్టి కాకుండా, ఇంకోవద్ధతి అవలంబించడమెందుకు? భాషలో అలాంటి పెనుమార్పులు చేసినందువల్ల విప్లవానికి ఒరిగేదేమిటి ? ప్రత్యేకమైన అవసరం లేనిదే ముఖ్యమైనదాన్ని దేనినీ, సామాన్యంగా చరిత్ర ఎన్నడూ చేపట్టదు. వ్రస్తుతం వాడుకలోవున్న భాష, భాషాస్వరూపం కొత్తవ్యవస్థ యొక్క అవనరాలన్నిటినీ చాలామట్టుకు బాగానే తీర్చగలుగుతున్నాయని రుజువైనప్పుడు మార్పు తీసుకురావలసిన అవసరమేమిటి? అనే ప్రశ్న ఉదయిస్తుంది. సమాజంలోని ఉత్పత్తిశక్తుల అభివృద్ధికి అవకాశం కల్గించడానికై, కొన్ని సంవత్సరాల్లో పాతకట్టడాన్ని ధ్వంసంచేసి, ఆ స్థానంలో కొత్తకట్టడాన్ని నిర్మించడం సాధ్యమౌతుంది. అది అవసరం కూడా. కాని, యిప్పడున్న భాషను నాశనంచేసి, ఆ స్థానంలో కొత్తభాషను కొన్ని సంవత్సరాల్లో నిర్మించాలంటే, సామాజికజీవితంలో అరాచకం వ్రవేశపెట్టకుండా, సమాజం ఛిన్నాభిన్నమై పోయేప్రమాదం కల్గించకుండా ఎలా సాధ్యమవుతుంది ? పిచ్చి పుల్లాయిలు తప్ప యింతెవరన్నా యిలాంటి పనికి పూనుకుంటారా?

చివరకు, కట్టడానికీ భాషకూ మధ్య మరో ముఖ్యమైన భేదం కూడా వున్నది. కట్టడానికి ఉత్పత్తితోనూ, మానవుని ఉత్పత్తి కార్యాచరణతోనూ, ప్రత్యక్ష సంబంధంలేదు. ఆర్థిక విధానం ద్వారానూ, పునాది ద్వారానూ పరోక్షంగా మాత్రమే ఉత్పత్తితో దానికి సంబంధం ఉన్నది. అందుచేత ఉత్పత్తిశక్తుల అభివృద్ధిస్థాయిలోని మార్పుల్ని, కట్టడం వెంటనే, ప్రత్యక్షంగా, ప్రతిబింబించడం ద్వారా, ఆ పునాదిలో వచ్చిన మార్పుల్ని కట్టడం ప్రతిబింబిస్తుంది. దీన్నిబట్టి కట్టడంయొక్క కార్యరంగం సంకుచితమైనదనీ, పరిమితమైనదనీ కన్పడుతోంది.

భాష విషయంలో అలా కాదు. భాషకు మానవుని ఉత్పత్తి కార్యాచరణతో ప్రత్యక్ష సంబంధం ఉన్నది. ఒక్క ఉత్పత్తి కార్యాచరణతోనే కాదు; ఉత్పత్తినుంచి పునాది దాకా, పునాదినుంచి కట్టడందాకా అన్ని కార్యరంగాల్లోనూ మానవుని కార్యాచరణతో భాషకు ప్రత్యక్షసంబంధం వుంది. అందుచేత, భాష, పునాదిలో మార్పులు వచ్చేవరకూ వేచి వుండకుండా, ఉత్పత్తివిధానంలోని మార్పుల్ని వెంటనే, ప్రత్యక్షంగా ప్రతిబింబిస్తుంది. అందువల్ల మానవుని కార్యరంగాలన్నింట్లోనూ వ్యాపించివున్న భాషయొక్క కార్యరంగం, కట్టడం యొక్క కార్యరంగం కంటే విశాలమైనది; విభిన్నమైనదీ కూడా. అంతేకాదు; దాదాపు యీ కార్యరంగానికి హద్దులే లేవు.

భాష, ముఖ్యంగా భాషలోని పదజాలం తరచు ఎందుకు మారుతూనే వుంటుందన్న విషయం దీనివల్ల మనకు బోధపడుతుంది. పరిశ్రమలు - వ్యవసాయం,

వ్యాపారం - రవాణా, టెక్నాలజీ - సైన్సుల్లోని నిరంతర అభివృద్ధే వాటి పనికి అవసరమైన కొత్తపదాలను, కొత్త ప్రయోగాలనూ భాష వృద్ధి పొందించుకొనేలా చేస్తోంది. భాష యీ అవసరాలను ప్రతిబింబిస్తూ, కొత్తపదాలను తన పదజాలంలో చేర్చుకుంటుంది. తన వ్యాకరణ పద్ధతిని సరిదిద్దుకుంటుంది.

అందుచేత

1. భాషను పునాదిమీది కట్టడంగా మార్క్సిస్టు పరిగణించడు.
2. కట్టడం, భాష ఒకటేనని గందరగోళ పర్చడమంటే పెద్ద తప్పిదం చేయడమే.

ప్రశ్న :- భాషకు ఎప్పుడూ వర్గస్వభావం ఉందనీ, ఇంకముందు కూడా ఉంటుందనీ, వర్గస్వభావం లేకుండా సమాజానికంతకీ ఒకేరకమైన సమిష్టి ప్రజాభాష ఉండదనీ చెప్పడం సరైనదేనా?

జవాబు :- కాదు. అలా చెప్పడం తప్ప.

వర్గాలులేని సమాజంలో వర్గభాష అన్న ప్రశ్నే వుండదని తెలుసుకోవడం కష్టంకాదు. ఆదిమదశలో తెగలు తెగలుగా వుండేటప్పుడు వర్గాలనేవేలేవు. అందుచేత వర్గస్వభావంగల భాషకూడా అప్పుడు ఉండటానికి వీల్లేదు. ఆ తెగకంతకూ ఒకటిగా వుండే సామాన్యభాష ఉండేది. తెగలు తెగలుగా వుండే ఆదిమదశతో సహా మానవులు సమిష్టిగా నివసించే ప్రతిదశలోనూ వర్గాలున్నాయని వాదించడం మాటలచాటున అసలుసంగతిని మరుగుపర్చడమేగాని, వాస్తవంకాదు. అలాంటి వాదన తప్పని నిరూపించవలసిన అవసరం కూడా లేదు.

ఆ దశనుంచి అభివృద్ధి చెందుతూ, గణాలభాషల నుంచి తెగలభాషలు, తెగల భాషలనుంచి జాతులభాషలు, జాతులభాషలనుంచి జాతీయభాషలు వృద్ధిపొందుతూ వచ్చాయి. ఇలా వృద్ధిపొందుతున్నప్పుడు ప్రతిదశలోనూ భాష ప్రజల మధ్య వ్యవహార నిర్వహణకైన సాధనంగా సమాజానికంతకీ ఒకేరకంగా వుంటూ, అందరికీ సమానంగా వారి సాంఘికస్థాయితో సంబంధంలేకుండా సహాయపడుతూ వచ్చింది.

ఇలా చెబుతున్నప్పుడు బానిససామ్రాజ్యాలనో, మధ్యయుగాలనో - అంటే స్వంత ఆర్థికపునాదేమీ లేకుండా తాత్కాలికము, అస్థిరమూ అయిన సైనిక పరిపాలనా కూటములకు ప్రతినిధులుగా వున్న సైరస్, అలెగ్జాండర్, ది గ్రేట్ సామ్రాజ్యాలనో, లేకపోతే సీజర్, చార్లెస్, ది గ్రేట్ సామ్రాజ్యాలనో నా దృష్టిలో పెట్టుకొని చెప్పడంలేదు. సామ్రాజ్యానికంతకూ ఒకేరకంగా వుంటూ సామ్రాజ్యంలో వున్నవాళ్ళందరికీ అర్థమయ్యే భాష యీ సామ్రాజ్యాలకు లేదు. ఆ రోజుల్లో అలాంటి భాష వుండటానికి కూడ అవకాశం లేదు. తమ ప్రత్యేక జీవనవిధానాన్ని తాము సాగించుకుంటూ, తమ భాష తాము మాట్లాడుకుంటూవున్న తెగల, జాతుల సమ్మేళనానికి యీ సామ్రాజ్యాలు

ప్రాతినిధ్యం వహించేవి. ఇలాంటి సామ్రాజ్యాలను గురించి నేనిప్పుడు చెప్పబోవడంలేదు. సామ్రాజ్యాలలో ఒక భాగంగా వుంటూ తమ సొంత ఆర్థిక పునాదీ, చాలాకాలం క్రితమే ఒక స్వరూపం తీసుకున్న తమ సొంతభాషలూ గల తెగల్ని, జాతులను దృష్టిలో పెట్టుకొని నేను చెబుతున్నాను. ఈ తెగల, జాతుల భాషలు వర్గభాషలు కావనీ, అందరికీ సంబంధించిన ప్రజాభాషలనీ, అందరికీ అర్థమయ్యేభాషలనీ, ఇలాంటి భాషలు అన్నితెగలకూ, జాతులకు వుండేవనీ చరిత్ర తెలియజేస్తోంది.

ఈ భాషతోపాటు మాండలికాలు, ప్రాంతీయ ఉచ్చారణలు వున్నప్పటికీ, వాటన్నిటికీపైన, వాటిని తనలో లీనం చేసుకుంటూ ఆ తెగకో, జాతికో ఏకీకృతమైన సామాన్యభాష ఒకటి వ్యాపించివుండేది.

ఆ తర్వాత, పెట్టుబడిదారీవిధానం రావడంతోనూ, శిథిలమైపోయిన ఫ్యూడల్ విధానాన్ని కూలదోసి, జాతీయమార్కెటు తలయెత్తడంతోనూ వివిధజాతులు ఒక జాతిగానూ, ఆ జాతులభాషలు జాతీయభాషగానూ వృద్ధిజెందాయి. జాతీయ భాషలు వర్గభాషలు కావనీ, ప్రజాభాషలనీ, ఇవి తెగలకు, జాతులకూ సమిష్టిగావుంటూ వాళ్ళకందరికీ అర్థమయేటట్టు వుండేవనీ చరిత్ర చెబుతున్నది.

భాష సమాజంలో వ్యవహారనిర్వహణకు సాధనంగా సమాజంలోని అన్ని వర్గాలకూ సమానంగానే ఉపయోగపడుతుందనీ, యీ విషయంలో వర్గాలయెడ ఒక రకమైన ఉపేక్షాభావం ప్రదర్శిస్తుందనీ యిదివరకే చెప్పకున్నాం. కాని ప్రజలు, సామాజికమురాలు, వర్గాలుమాత్రం భాష విషయంలో అట్టి పుపేక్ష వహించడంలేదు. తమ న్వవ్రయోజనాల తోనం భాషను ఉవయోగించుకోడానికీ భాషలో తమకవసరమైన నిర్దిష్టపదజాలాన్ని, ప్రత్యేక పరిభాషను, ప్రత్యేక పదప్రయోగాలను ప్రవేశపెట్టడానికీ ప్రయత్నిస్తాయి. ప్రజలనుంచిదూరమై, ప్రజల్ని ఏవగించుకునే ఆస్తిపరులైన వర్గాల్లోని పై తరగతులవాళ్ళూ, రాజవంశీకులూ, బూర్జువావర్గంలోని పైతరగతివాళ్ళూ యీ విషయంలో నగ్నంగా వేరుబడిపోయారు. కాలక్రమేణా "వర్గ" మాండలికాలు, అపభ్రంశభాష, విలాసగృహాల "భాష"సృష్టింపబడ్డాయి. సాహిత్యంలో యీ మాండలికాలకు, అపభ్రంశభాషకు భాష అనే బిరుదు తరచు యివ్వబడింది. "రాజవంశీకుల భాష"; "బూర్జువాభాష"లు "కార్మికవర్గ భాష", "రైతుభాష"లకు విరుద్ధమైనవిగా చెప్పబడ్డాయి. ఈ వాదన వింతగా కనబడుతున్నప్పటికీ దీన్ని ఆధారం చేసుకునే మన కామ్రేడ్స్ జాతీయభాష కల్పితమనీ, వాస్తవంలో వర్గభాషలు మాత్రమే ఉంటాయనీ నిర్ణయానికి వచ్చారు.

అటువంటి నిర్ణయం శుద్ధ పొరబాటని నా అభిప్రాయం. ఈ మాండలికాలను, అపభ్రంశభాషలను భాషలుగా పరిగణించడానికి వీలుందా? వీల్లేదు.

ఎందుకంటే (1) ఈ మాండలికాలకు, అపభ్రంశభాషలకు సొంతవ్యాకరణంగానీ, సొంతమూలపద సంపదగానీ లేవు - వాటిని జాతీయభాష నుంచే అవి ఎరువు తెచ్చుకుంటాయి. (2) ఈ మాండలీకాలు, అపభ్రంశభాషలు ఏదో ఒక వర్గంలోని పై తరగతి వాళ్ళలో చాలా పరిమితమైన హద్దుల్లో మాత్రమే వాడబడుతూ, ప్రజలమధ్య వ్యవహార నిర్వహణకైన సాధనాలుగా మొత్తం సమాజానికంతకీ పనికిరాకుండా పోతున్నాయి. అందుచేత వీటిని భాషలుగా పరిగణించడానికి వీల్లేదు. అయితే వాటి లక్షణాలేమిటి? రాజవంశీకుల, బూర్జువావర్గంలోని పైతరగతివాళ్ళ ప్రత్యేక అభిరుచుల్ని ప్రతిబింబించే కొన్ని ప్రత్యేక పదాల సముదాయం, పదలాలిత్యంతోనూ, పదగాంభీర్యంతోనూ విశిష్టమైన కొన్ని పద ప్రయోగాలు, కొన్ని ప్రత్యేక అలవాట్లు కలిగి ఉండటం, "మోటు" ప్రయోగాలు లేకుండా వుండడం, జాతీయభాష మాట్లాడేతీరు, గమనించతగినంతగా అన్యదేశ్యపదాలు కలిగివుండటం - ఇవి మాండలికాలకు, అవభ్రంశభాషలకు వుండే లక్షణాలు. అయితే ప్రధానభాగం మాత్రం అంటే అత్యధికవదాలు, వ్యాకరణ వద్ధతీ ప్రజలందరి జాతీయభాష నుంచే తీసుకోబడుతున్నాయి. అందుచేత యీ మాండలికాలు, అప్రభంశభాషలు ప్రజలందరి జాతీయభాషయొక్క ఉపశాఖలే. అందుకనే వీటికి భాషాశాస్త్రానికి ఉండవలసిన స్వతంత్రత లేక, స్తంభించి పోవలసిన రాత పట్టింది. మాండలికాలు, అప్రభంశభాషలు స్వతంత్ర భాషలుగా అభివృద్ధి అవుతాయనీ, జాతీయభాషల్ని తోసేసి వాటి స్థానంలోకి రాగల్గుతాయనీ అనుకోవడమంటేనే - చారిత్రక పరిశీలనా దృష్టిని కోల్పోతున్నట్టూ, మార్క్సిజానికి తిలోదకాలిస్తున్నట్టూ స్పష్టమౌతోంది.

బూర్జువాకు "తన సొంతభాష" వుందనీ, ఆ భాషను "బూర్జువాయే సృష్టించిందని,[2] కొనడం, అమ్మడం మొదలైన వ్యాపార దృష్టితో యీ భాష నిండివుందనీ మార్క్సు వ్రాసిన సెయింట్ మాక్స్" ("St. Max") వ్యాసాన్ని వీరు ఉదహరిస్తున్నారు. కొంతమంది కామ్రేడ్సు యీ మాటలు తీసుకొని భాషకు "వర్గస్వభావం వుంటుంద"నీ, ఏకీకృతమైన జాతీయభాష అంటూ లేదనీ మార్క్సు చెప్పినట్టు రుజువుచేయాలని ప్రయత్నిస్తున్నారు. ఈ కామ్రేడ్ల అనలువిషయాన్ని ఉన్నదున్నట్టుగా పరిశీలించివుంటే, ఆ "సెయింట్ మాక్స్" వ్యాసంలోనే మార్క్సు ఒకే ఒక జాతీయ భాషగా రూపొందే మార్గాన్ని గురించి చెబుతూ "ఆర్థిక, రాజకీయ కేంద్రీకరణ వున్నప్పడే మాండలికాలు ఒకే ఒక జాతీయభాషలో కేంద్రీకృతమౌతా[3]యని చెప్పినదాన్ని కూడా వుదహరించి వుండేవారు.

కాబట్టి ఒకేరకమైన జాతీయభాష అవసరమనీ, మాండలికాలు యీ జాతీయభాషకు లోబడి అధీన రూపాలుగా వుంటాయనీ మార్క్సు గుర్తించాడు.

అయితే మార్క్సు "బూర్జువా సృష్టించినభాష" అని వాడిన బూర్జువాభాషయేది? దీన్ని జాతీయభాషలుగా తన సొంత స్వరూపంగల భాషగానే మార్క్సు చెప్పాడా? అలా చెప్పిఉంటాడా? లేదు. మార్క్సు చెప్పదలచుకున్నదల్లా బూర్జువావర్గం తట్టబేరగాడి కేకల్లాంటి అపభ్రంశ భాషతో ఏకీకృతమైన జాతీయభాషను కలుషితం చేసిందనీ, అందుచేత బూర్జువాజీకి తట్టబేరగాడికేకల్లాంటి స్వంత అపభ్రంశభాష ఒకటి వున్నదనీ, మాత్రమే.

దీన్నిబట్టి మార్క్సు అభిప్రాయాలకు యీ కామ్రేడ్స్ దుర్వ్యాఖ్యానాలు చేసినట్లు స్పష్టం. అనలు విషయంలోని లోతుపాతులకు పోకుండా వితండవాదం చేసేవాళ్ళవలెనే, వీళ్ళు మార్క్సును ఉదహరించారుగాని, మార్క్సిస్టుల్లాగా వుదహరించలేదు. విషయానికి సంబంధించిన సారం తెలుసుకోడానికి లోతుల్లోకి వెళ్ళలేదు. అందుకనే తప్పడర్థాలుకూడా లాగారు.

ఈ సందర్భంలో ఎంగిల్సునుకూడా ఉదహరిస్తున్నారు. "ఇంగ్లాండులో కార్మికవర్గ పరిస్థితులు" (Condition of the Working Class in England") అనే పుస్తకంలో "కాల క్రమేణా బ్రిటిష్ కార్మికవర్గం బ్రిటిష్ బూర్జువావర్గానికి పూర్తిగా విభిన్నమైన ప్రజలుగా తయారౌతున్నార"నీ, "కార్మికులు మాట్లాడే మాండలికాలు, కార్మికుల భావాలు, భావనలు, ఆచారాలు, నీతినియమాలు, మతం రాజకీయాలు యివన్నీ బూర్జువాజీకంటె విభిన్నమైనవ"నీ ఏంగిల్సు చెప్పినదాన్ని వుదహరిస్తున్నారు. కొంతమంది కామ్రేడ్స్ యీ మాటల్ని ఆధారం చేసికొని, సర్వప్రజలకూ సంబంధించిన జాతీయభాష అవసరమనే విషయాన్ని ఏంగిల్సు ఒప్పుకోలేదనీ, "వర్గ" భాషకే అయన అనుకూలుడనీ నిర్ణయానికి వస్తున్నారు. నిజమే ! ఏంగిల్సు యిక్కడ చెప్పింది మాండలికాలను గురించేగాని, భాషను గురించికాదు. జాతీయభాషకు ఉపశాఖలైన ఈ మాండలికాలు జాతీయ భాషాస్థానాన్ని ఆక్రమించలేవన్న సంగతి స్పష్టంగా తెలుసుకోవాలి. కాని, వచ్చిన చిక్కల్లా భాషకూ - మాండలికానికీ తేడా వుందన్న సంగతి గుర్తించడానికే యీ కామ్రేడ్స్‌కు యిష్టంలేదు.

ఏంగిల్సు యిక్కడ ప్రధానంగా చెప్పింది వర్గభావాలు, భావనలు, నీతినియమాలు, మతం, రాజకీయాలను గురించేగాని, వర్గభాషల్ని గురించి కానేకాదు. అందుచేత ఆ మాటల్ని యిక్కడ ఉదహరించడం అసందర్భమౌతుంది. బూర్జువావర్గం యొక్క భావాలు, భావనలు నీతినియమాలు, మతం, రాజకీయాలు కార్మికవర్గం యొక్క భావాలు, భావనలు వగైరాలకు పూర్తిగా విరుద్ధమైనవన్న సంగతి ముమ్మాటికీ నిజం. అయితే జాతీయభాషతోగాని, భాషయొక్క "వర్గ" స్వభావంతోగాని దీనికి సంబంధమేమిటి? సమాజంలో వర్గవైరుధ్యాలుండటం "వర్గ" భాషకు అనుకూలంగాగానీ,

ఏకీకృతమైన జాతీయభాష అవసరమనేదానికి వ్యతిరేకంగాగానీ, ఒక వాదనగా, ఎలా ఉపయోగపడుతుంది? జాతిలోనే వర్గవైరుధ్యాలున్నాయని పూర్తిగా తెలిసివున్నా ఏకీకృతమైన భాష జాతికి ఉండవలసిన అతి ప్రధాన స్వభావాల్లో ఒకటిగా మార్క్సిజం చెబుతోంది. ఈ మార్క్సిస్టు ప్రతిపాదనను ఆ కామ్రేడ్లు ఒప్పుకుంటారా ?

"విప్లవానికి ముందూ తర్వాత ఫ్రెంచి భాష" అనే పుస్తకంలో లెఫార్గ్[5] "వర్గ" భాష వుందని అంగీకరిస్తున్నాడనీ, ప్రజలందరి జాతీయభాష అవసరమనే నంగతి ఒప్పుకోవడం లేదనీ ఆయన్ని కూడ తమ వాదన కనుకూలంగా ఉదహరిస్తున్నారు. అది నిజం కాదు. "రాజవంశీకుల" భాషను గురించి, సమాజంలోని వివిధ తరగతుల "అపభ్రంశ భాష" గురించీ, లెఫార్గ్ చెప్పిన నంగతి వాస్తవమే. కాని భాషకీ, అవభ్రంశ భాషకీ వున్న తేడాను గురించి ఆయన ఎత్తుకోనేలేదన్న నంగతి మాత్రం యీ కామ్రేడ్లే మర్చిపోతున్నారు. మాండలికాలను "కృతకభాష" అనీ, "అవభ్రంశభాష" అనీ పిలుస్తూ "రాజవంశీకులకు మాత్రమే విశిష్టమైన యీ కృతకభాష . . . బూర్జువాలు, వృత్తిపనివారు, పట్టణవాసులు, పల్లెవాసులు అందరూ మాట్లాడే భాషనుంచే పుట్టింది" అని తన పుస్తకంలో లెఫార్గ్ ఖండితంగా చెప్పాడు.

"రాజవంశీకులభాష" యితర మాండలికాలు, అవభ్రంశ భాషలు ప్రజాభాషమీదే ఆధారపడివున్నాయనీ, ప్రజాభాషకు లోబడే ఉంటాయనీ ఆయనకు బాగా తెలుసు. అందుకనే ప్రజలందరికీ సంబంధించిన భాష ఒకటివుందనీ, అలాంటిది వుండాలనీ లెఫార్గ్ ఒప్పుకుంటున్నాడు.

"రాజవంశీకుల భాష" యితర మాండలికాలు, అవభ్రంశ భాషలు ప్రజాభాషమీదే ఆధారపడివున్నాయనీ, ప్రజాభాషకు లోబడే వుంటాయనీ ఆయనకు బాగా తెలుసు. అందుకనే ప్రజలందరికీ సంబంధించిన భాష ఒకటివుందనీ, అలాంటిది వుండాలనీ లెఫార్గ్ ఒప్పుకుంటున్నాడు.

అందుచేత లెఫార్గ్‌ను వుదహరించడం పూర్తిగా అప్రస్తుతం.

ఇంగ్లాండులో ప్రజలు ఇంగ్లీష్ మాట్లాడుతున్నా ఒకప్పుడు, ఇంగ్లీషు ప్యూడల్ ప్రభువులుమాత్రం "శతాబ్దాలపాటు" ఫ్రెంచిభాష మాట్లాడుతూ వుండే వారన్న విషయాన్ని "వర్గ" భాషకు అనుకూలంగానూ, ప్రజాభాష అవసరమనేదానికి వ్యతిరేకంగానూ కొంతమంది ఉదహరిస్తున్నారు. నిజానికి ఇది ఒక కథగా వున్నదేగాని, వాదనగాలేదు. మొదటిది : ఆ రోజుల్లో ప్యూడల్ ప్రభువులందరూ ఫ్రెంచిభాష మాట్లాడేవారుకాదు. రాజసభలకూ, సామంత ప్రభువుల ఆస్థానాలకూ సంబంధించిన బహుకొద్దిమంది ఉన్నత ఇంగ్లీషు ప్యూడల్ వ్యక్తులుమాత్రమే ఫ్రెంచిభాష మాట్లాడేవారు.

రెండోది : వాళ్ళు మాట్లాడేది సామాన్య ప్రజలు మాట్లాడుకునే ఫ్రెంచిభాషే కాని, "వర్గ" భాషకాదు. మూడోది : ఫ్రెంచిభాష మీద చూపెట్టిన యీ అతిమోజు అంతూ అయిపూ లేకుండా పోయింది. ప్రజలు మాట్లాడుకునే ఇంగ్లీషుభాషే ఆ స్థానం వహించింది. "కొన్ని శతాబ్దాలపాటు" ఇంగ్లీషుప్రభువులూ, ఇంగ్లీషు ప్రజలూ దుబాసీలద్వారానే మాట్లాడుకున్నారనీ, ఇంగ్లీషు ప్రభువులు ఇంగ్లీషు మాట్లాడేవారుకాదనీ, ఆ రోజుల్లో ప్రజల ఇంగ్లీషు ఉండేదేకాదనీ, ఇంగ్లాండులోని ఉన్నత రాజవంశీకులకు చెందిన బహుకొద్దిమంది మాత్రం మాట్లాడే విలాసగృహాల భాషగా కాక, ఇంగ్లండులో ఫ్రెంచిభాషకు ప్రత్యేక అధికృత వుండేదనీ యీ కామ్రేడ్సు అనుకుంటున్నారా? ఈ హాస్యాస్పదమైన "వాదనల్ని" ఆధారం చేసుకొని సామాన్య ప్రజలభాషయొక్క ఉనికినీ, ఆవశ్యకతనూ ఎవరైనాసరే, ఎలా కాదనగలరు?

రష్యన్ రాజవంశీకులుకూడ ఒకప్పుడు మహామోజుగా ఫ్రెంచిభాషను ఊరు భవనాల్లోనూ, విలాస గృహాల్లోనూ వాడుతుండేవారు. రష్యన్‌భాష మాట్లాడేప్పుడు కూడ ఫ్రెంచి నత్తులు కొట్టేవారనీ, ఫ్రెంచియాసతోనే మాట్లాడగలిగే వారని గొప్పలు చెప్పకునేవారు. అంటే ఆ రోజుల్లో రష్యాలో ప్రజలందరి రష్యన్‌భాష లేదనీ, ప్రజాభాష అనేది కల్పితమనీ "వర్గభాషలే" వాస్తవమనీ అర్థమా?

ఇక్కడ మన కామ్రేడ్సు, కనీసం, రెండు పొరబాట్లు చేస్తున్నారు.

మొదటిది : వారు భాషను కట్టడం అనుకుని గందరగోళపడుతున్నారు. కట్టడం వర్గస్వభావం కల్గివుంటే, భాష కూడా వర్గస్వభావమే కల్గివుంటుందనీ, ప్రజలందరికీ సంబంధించి వుండదనీ అనుకుంటున్నారు. కాని, నేను పైన చెప్పినట్టు భాష, కట్టడం రెండు విభిన్నమైన భావనలు. మార్క్సిస్టు యీ రెంటిని కలగాపులగం చేయకూడదు.

రెండవది : బూర్జువావర్గంయొక్క, కార్మికవర్గంయొక్క ప్రయోజనాలు ఒకదానికొకటి పూర్తి విరుద్ధమవడంవల్ల, తీవ్రమైన వర్గపోరాటంలో సమాజం శిథిలమైపోతుందనీ, శత్రువర్గాల మధ్యవున్న సంబంధాలన్నీ తెగతెంపులై పోతాయనీ యీ కామ్రేడ్సు అనుకుంటున్నారు. సమాజం విభజింపబడినందువల్ల ఐక్య సమాజమనేదే యిక లేదు కాబట్టి, వర్గాలు మాత్రమే వున్నాయనీ, సమాజానికంతకీ ఏకీకృతమైనభాష, జాతీయభాష వుండనవసరంలేదనీ వీరి ఉద్దేశం. సమాజం ఛిన్నాభిన్నమైపోతే ప్రజల జాతీయభాషే లేకుండాపోతే యిక అప్పుడు మిగిలేదేమిటి? వర్గాలు, "వర్గభాషలు"వుంటాయన్నమాట. ప్రతి వర్గభాషకీ తన "వర్గ" వ్యాకరణం అంటే "కార్మిక" వ్యాకరణం లేక "బూర్జువా" వ్యాకరణం తప్పకుండా వుంటుందన్నమాట. నిజానికి ప్రపంచంలో అలాంటి వ్యాకరణాలు లేవు. అయితే యీ విషయం ఆ

కామ్రేడ్సుకు మాత్రం ఏమీ పట్టడంలేదు. అలాంటి వ్యాకరణాలు కాలక్రమేణా వస్తాయని వారి విశ్వాసం.

అక్టోబరు విప్లవానంతరం మనదేశంలో మిగిలివున్న రైల్వేలన్నీ బూర్జువా వర్గానివనీ, అందుచేత మార్క్సిస్టులమైన మనం వాటిని వుపయోగించకూడదనీ, ఆ రైళ్ళన్నీ నాశనం చేసి కొత్త "కార్మికవర్గ" రైళ్ళను తయారుచేయాలనీ వాదించే "మార్క్సిస్టులు" కొంతమంది ఒకప్పుడు వుండేవారు. పాతదేమీ పనికిరాదని వాళ్ళ వుద్దేశం. (వీళ్ళనే ట్రోగ్లొడైట్స్ అని మారు పేరు పెట్టి ఎగతాళి చేసేవారు.)

సమాజమంటేనూ, వర్గాలంటేనూ, భాష అంటేనూ వుంటున్న యిలాంటి పురాతన అరాచకదృక్పథానికీ, మార్క్సిజానికీ ఎక్కడా పొత్తులేదు. అయినా మన కామ్రేడ్సు కొందరి బుర్రల్లో యీ భావం బాగా నాటుకునివున్నది; వారిని ఇది చీకాకుపెడుతున్నదికూడా.

తీవ్రమైనవర్గపోరాటాలు జరగడం మూలంగా సమాజం వర్గాలుగా విడిపోయిందనీ, ఒకే సమాజంలో ఆ వర్గాలమధ్య యిక పరస్పర ఆర్థిక బంధనాలేమీ వుండవనీ అనడం నరైనదికాదు. పై పెచ్చు తద్విరుద్ధంగా జరుగుతుంది. పెట్టుబడిదారీవిధానం ఉన్నంతకాలం బూర్జువావర్గం, కార్మికవర్గం కూడా ఒకే పెట్టుబడిదారీ సమాజంలోని భాగాలవలె, ఒకదానికొకటి ఆర్థిక బంధనాలద్వారా ముడిపడివుంటాయి. జీతానికి కార్మికుల్ని పెట్టుకోనిదే బూర్జువా వుండలేడు; లాభాలు సంపాదించలేడు. అలాగే పెట్టుబడిదార్లవద్ద పనిచేయనిదే కార్మికులు తమజీవితం గడుపుకోలేరు. వాళ్ళ మధ్యవుండే ఆర్థిక సంబంధాలను తెంచివేయడమంటే అన్నిరకాల ఉత్పత్తినీ ఆపుచేయడమే అవుతుంది. ఉత్పత్తి అంతా ఆగిపోతే సమాజం విచ్ఛిన్నమైపోతుంది. వర్గాలు తమకు తాముగా వినాశనం తెచ్చిపెట్టుకున్నట్లే. తన గొయ్యి తానే తీసుకోడానికి ఏవర్గమూ ఒప్పుకోదు. కనుక, వర్గకలహం ఎంత ముమ్మరంగా ఉన్నప్పటికీ సమాజ విచ్ఛిత్తికి దారి తీయజాలదు. మార్క్సిస్టు పరిజ్ఞానం లేకపోవడంవల్లనే, భాషిస్వభావాన్ని కించిత్తుకూడా అర్థంచేసుకోకపోవడంవల్లనే మన కామ్రేడ్సి కొంతమంది సమాజ విచ్ఛిత్తిని గురించీ, "వర్గ" భాషల్నిగురించీ, "వర్గ" వ్యాకరణాన్ని గురించీ కట్టుకథలల్లుతున్నారు.

పైగా లెనిన్‌ని కూడా ఉదహరిస్తున్నారు. పెట్టుబడిదారీవిధానం క్రింద బూర్జువా సంస్కృతి, కార్మికవర్గసంస్కృతి రెండూ ఉంటాయని లెనిన్ గుర్తించాడనీ; కనుక పెట్టుబడిదారీవిధానం క్రింద జాతీయసంస్కృతికోసం యిచ్చిన నినాదం జాతీయనినాదమనీ అంటున్నారు. నిజమే, లెనిన్ చెప్పింది పూర్తిగా సరైనదే. అయితే, వర్గభాషలకూ, దీనికీ ఏమిటి సంబంధం? పెట్టుబడిదారీవిధానం క్రింద రెండు

సంస్కృతులుంటాయని లెనిన్ చెప్పినదాన్ని వుదహరిస్తూ సంస్కృతికీ, భాషకూ సంబంధం వుండటంవల్ల బూర్జువాసంస్కృతీ, కార్మికసంస్కృతీ వున్నట్టే రెండుభాషలు కూడా వుండాలనీ, ఒకే జాతీయభాష అవసరమనేదాన్ని లెనిన్ అంగీకరించలేదనీ, కనుక లెనిన్ "వర్గ"భాషలు కావాలనేవాడనీ పాఠకులకు నచ్చజెప్పటానికై యీ కామ్రేడ్లు ప్రయత్నిస్తున్నారు. భాష, సంస్కృతి రెండూ ఒకటేనని గందరగోళపడుతూ వీరు పొరబడుతున్నారు. వాస్తవానికి సంస్కృతి, భాష రెండూ వేర్వేరు విషయాలు. బూర్జువాసంస్కృతి, సోషలిస్టుసంస్కృతి అని సంస్కృతి రెండురకాలుండవచ్చు. కాని భాష మాత్రం అలావుండదు. పరస్పర భావప్రకటనకైన సాధనంగా భాష ప్రజలందరికీ చెందుతూ, బూర్జువా, సోషలిస్టు సంస్కృతులకు రెంటికీ కూడ తోడ్పడుతుంది. రష్యన్, యుక్రెయిన్, ఉజెబెక్ భాషలు అక్టోబరు విప్లవానికి పూర్వం బూర్జువా సంస్కృతికి తోడ్పడ్డట్టే, యిప్పడు ఆ జాతుల సోషలిస్టు సంస్కృతికి కూడా తోడ్పడటం లేదా ? కాబట్టి రెండు సంస్కృతులున్నవ్వడు రెండు వేర్వేరు భాషలు కూడా బయలుదేరతాయనీ, ఒకే భాష వుండనవసరం. లేదనీ వాదించడంలో ఆ కామ్రేడ్లు పూర్తిగా పొరబడుతున్నారన్నమాట.

రెండు సంస్కృతుల ఉనికి ఏకీకృతభాషను నిరాకరించడానికిగానీ, రెండుభాషలు ఏర్పడ్డానికిగానీ దారితీయదు; భాష తప్పనిసరిగా ఏకీకృతం చేయబడాలి - అనే విషయాన్ని ఖచ్చితంగా ఆధారంచేసుకునే లెనిన్ రెండు సంస్కృతుల్ని గురించి మాట్లాడాడు. అందుకనే జాతీయభాష అవసరమనేదాన్ని లెనిన్ ఒప్పుకోడంలేదనీ, సంస్కృతికి జాతీయ స్వభావం లేదంటున్నాడనీ 'బండిస్టులు'[6] విమర్శిస్తున్నప్పడు లెనిన్ తీవ్రంగా ఖండించాడు. తాను పోరాడుతున్నది బూర్జువా సంస్కృతికి వ్యతిరేకంగానే గాని, జాతీయభాషలకు వ్యతిరేకంగా కాదనీ, జాతీయభాష అవనరమనే విషయంలో తనకెట్టి సందేహంలేదనీ, లెనిన్ విశదీకరించిన సంగతి అందరికీ తెలిసినదే. అయినా మన కామ్రేడ్లు కొంతమంది ఆ బండిస్టుల అడుగుజాడల్లోనే పోవడం మాత్రం ఆశ్చర్యం.

ఏ యేకీకృతభాషను లెనిన్ నిరాకరించాడని మనవాళ్ళంటున్నారో, దాని అవసరాన్ని గురించి లెనిన్ చెప్పిన యీ మాటలను జాగ్రత్తగా గమనించడం మంచిది.

"మానవులమధ్య వ్యవహారనిర్వహణకు భాష చాలా ముఖ్యమైన సాధనం. ఆనాటి కాపిటలిస్టు వ్యవస్థలో స్వేచ్ఛగా, బహుళంగా వ్యాపారం సాగడానికి, ప్రజలు విస్తృతంగానూ, స్వేచ్ఛగానూ వర్గాలుగా ఏర్పడ్డానికి భాషా ఐక్యతా, దాని నిరంతర అభివృద్ధీ అత్యవసరం"[7].

దీన్నిబట్టి యీ పెద్దమనుష్యులు లెనిన్ అభిప్రాయాలకు వక్రభాష్యాలు

చెప్పినట్టు సుస్పష్టం.

చివరకు, స్టాలిన్ చెప్పినదాన్ని కూడ మీరు ఉదాహరణగా చూపిస్తున్నారు. "ఈ దశలో బూర్జువావర్గము, దాని జాతీయ పక్షాలు ఆ జాతుల్లో ప్రధాన నాయకశక్తులుగా వున్నాయి; వుంటున్నాయి"[8] అని స్టాలిన్ చెప్పినమాటల్ని ఉదహరించారు. నిజమే. కార్మికవర్గమూ, దాని అంతర్జాతీయ పక్షమూ కార్మిక సంస్కృతికి నాయకత్వం వహించినట్టుగానే బూర్జువావర్గమూ, దాని జాతీయపక్షమూ బూర్జువా సంస్కృతికి తప్పక నాయకత్వం వహిస్తాయి. అయితే దీనికీ, "వర్గ" భాషకు సంబంధమేమిటి? జాతీయ సంస్కృతీ స్వరూపమే జాతీయభాష అనీ, జాతీయభాష బూర్జువా, సోషలిస్టు సంస్కృతులకు రెంటికీ తోడ్పడుతుంటుందనీ యీ కామ్రేడ్స్‌కి తెలియదా? నేడున్న రష్యన్, యుక్రేనియన్, బైలోరష్యన్ మొదలగు సంస్కృతులన్నీ సోషలిస్టు స్వభావం, జాతీయస్వరూపం కలిగివున్నాయనీ; అలాగే భాషల్లో కూడాననే సుప్రసిద్ధమైన మార్క్సిస్టు సూత్రం యీ కామ్రేడ్స్‌కి తప్పకుండా తెలిసే వుంటుంది. ఈ మార్క్సిస్టు సూత్రంతో వారు ఏకీభవిస్తున్నారా?

ఇక్కడ మన కామ్రేడ్సు చేస్తున్న పొరబాటేమిటంటే సంస్కృతికీ, భాషకూ మధ్యవున్న తేడా చూడడంలేదు. సమాజం అభివృద్ధిపొందుతున్నప్పుడు ప్రతి నూతనదశలోనూ సంస్కృతి స్వభావంలో మారుతున్నప్పటికీ, భాషమాత్రం అనేకదశలవరకూ యథాప్రకారంగానే వుంటూ పాత, కొత్త సంస్కృతులకు రెండింటికీ సమంగానే తోడ్పడుతుందున్న సంగతి మీరు అర్థంచేసుకోవడంలేదు.

అందుచేత

1. భాష వ్యవహార నిర్వహణకైన సాధనంగా ఎప్పుడూ సమాజానికంతకీ ఒకేరకంగానూ, ఆ సమాజంలో వుండేవాళ్ళందరికీ సామాన్యభాషగానూ వుంటూనే వుంది. ఇక ముందు కూడా అలానే వుంటుంది.
2. మాండలికాలు, అవభ్రంశభాషలు వున్నాయనే విషయం ప్రజాభాషను నిరాకరించకపోగా, దాని అస్తిత్వాన్ని దృఢపరుస్తాయి. అవి, ఆ ప్రజాభాషకు అధీనమైన ఉపశాఖలే.
3. "వర్గ" భాషవుందని సిద్ధాంతీకరించడం శుద్ధతప్ప. అది మార్క్సిస్టు సూత్రాలకే విరుద్ధం.

ప్రశ్న: భాషకు వుండవలసిన విశిష్ట లక్షణాలేమిటి?

జవాబు :- సమాజం జీవించివున్నంతవరకూ వ్యవహారంలో వుండే ఒక సామాజిక దృగ్విషయమే భాష. సమాజంతోపాటే భాష కూడా పుట్టి, పెరుగుతూ వుంటుంది. సమాజం నశించినప్పుడే భాష కూడా నశిస్తుంది. సమాజంతో

సంబంధం లేకుండా భాష లేనేలేదు. భాషకు పునాదివేసి, పెంపొందించుకుంటూ వస్తున్న సమాజచరిత్రతోనూ, ఆయాభాషలు మాట్లాడే ప్రజలచరిత్రలోనూ భాషకూ, దాని పరిణామ సూత్రాలకూగల అవినాభావ సంబంధాన్ని గుర్తించి, అధ్యయనం చేసినప్పుడే భాషాశాస్త్రాన్నీ, దాన్ని అభివృద్ధి సూత్రాలనూ మనం అర్థంచేసుకోగలం.

ప్రజలు ఒకరితో ఒకరు సంబంధం పెట్టుకోడానికీ, ఒకరి భావాలను మరొకరికి చెప్పకొని, ఒకరినొకరు తెలుసుకోడానికీ భాష ఒక సాధనం, ఒక మార్గం కూడా. భాష, ఆలోచనతో ప్రత్యక్షసంబంధం కల్గివుండటంవల్ల, ఆలోచనలవల్ల కలిగిన ఫలితాలనూ, మానవుని గ్రహణశక్తివల్ల సాధించిన విజయాలనూ పదాల్లోను, పదాలపొందికతో వాక్యాల్లోను కూర్చి, స్థిరపర్చి, మానవ సమాజంలో ఒకరిభావాల్ని మరొకరికి చెప్పకోడానికి అనువుగా తయారుచేస్తోంది.

ఒకరి అభిప్రాయాలను మరొకరికి చెప్పకోవడమనేది సమాజానికి ఎప్పుడూ ముఖ్యావసరమే. అలా చెప్పకోకపోతే ప్రకృతిశక్తులతో జరిగే సంఘర్షణలోనూ, అత్యవసరవస్తువుల్ని ఉత్పత్తిచేయడానికి జరిగే పోరాటంలోనూ ప్రజల సమిష్టి కార్యాచరణ అసంభవమౌతుంది. ఉత్పత్తి సాధించడం అసాధ్యమౌతుంది. తత్ఫలితంగా అసలు సామాజిక ఉత్పత్తే లేకుండా పోతుంది. కనుక సమాజానికంతకీ అర్థమయ్యే సామాన్యభాష లేకపోతే, సమాజంలో ఉత్పత్తే స్తంభించి, ఛిన్నాభిన్నమై, సమాజంయొక్క మనుగడకే భంగం వాటిల్లుతుంది. ఈ దృష్టితో చూస్తే భాష వ్యవహార నిర్వహణకైన సాధనమేకాక సమాజంయొక్క అభివృద్ధిలోనూ, పోరాటంలోనూకూడ ఒక ముఖ్యమైన సాధనమవుతోంది.

భాషలోవున్న పదాలన్నీ కలసి, భాషయొక్క పదజాలంగా తయారౌతున్నాయని మనం చూస్తున్నదే. భాషలోని పదజాలంలో ప్రధానమైనటువంటిది మూలపదసంపదే. ఈ మూలపదసంపద భాషలోని యితర పదజాలంకంటే చాల తక్కువగానే వుంటుంది. అయినా, ఇది చాలాకాలం - శతాబ్దాల తరబడి-నిలిచివుంటుంది. కొత్తపదాలను ఏర్పర్చుకోడానికి ఇది భాషకు ఆధారంగా వుంటుంది. భాష పదజాలం యొక్క స్థాయిని ప్రతిబింబిస్తూ ఉంటుంది. ఒకదానికొకటి విభిన్నమైన పదజాలం ఎంత ఎక్కువగావుంటే ఎంత సంపద్వంతంగావుంటే అంత ఎక్కువగా భాష కూడా సంపద్వంతం అయినట్లు అభివృద్ధిపొందినట్టు చెప్పకోవాలి.

అయినా ఒక్క పదజాలం మాత్రమే భాష కానేరదు. పదజాలమనేది భాషకు నిర్మాణపరికరం. గృహనిర్మాణ పరికరాలు లేకపోతే ఇల్లు తయారుకాకపోయినా, అవే ఇల్లు ఎలా కాలేవో అలాగే పదజాలం లేకపోతే భాషే లేకపోయినా, పదజాలం మాత్రమే భాష కానేరదు. వ్యాకరణశాస్త్ర దృష్ట్యా భాషలోని పదజాలానికి చాలా

ప్రాముఖ్యం వుంది. వ్యాకరణశాస్త్రం పద పరిచ్ఛేదాన్నీ - అంటే పదాల మార్పిడికి సంబంధించిన సూత్రాలనూ, వాక్య సంకలనాన్నీ - అంటే వాక్యంలో పదాల్ని కూర్చే సూత్రాలనూ నిర్ణయించి, భాషకు ఒక క్రమబద్ధమైన, గ్రాహ్యమైన స్వభావాన్ని యిస్తుంది. పదరూపభేదాన్నీ, వాక్యంలో పదాలకూర్పునూ నిర్ణయించే సూత్రాలే వ్యాకరణం. వ్యాకరణం ఉండటం మూలంగానే భాష మానవుని ఆలోచనకు భౌతికమైన ఒక భాషారూపాన్ని యివ్వగల్గుతోంది.

ఏవో కొన్ని ప్రత్యేకపదాలను గాకుండా మొత్తం పదాలన్నిటినీ దృష్టిలోపెట్టుకొని, వివరాల్లోకి వెళ్ళకుండా వదాలమార్పుకు సంబంధించిన నియమాలను సూత్రీకరించడమే వ్యాకరణంయొక్క విశిష్ట లక్షణం. ఈ వ్యాకరణం ప్రత్యేక వాక్యాలను, అంటే ఏదో ఒక కర్తనుగానీ, క్రియనుగానీ దృష్టిలో పెట్టుకోకుండా, అన్నిరకాల వాక్యాలనూ - ఎటువంటి రూపంలోవున్న వాక్యాన్నైనాసరే - కూర్చడానికి సూత్రాలను ఏర్పాటుచేస్తుంది. అందుచేత ప్రత్యేకమైన, నిర్దిష్టమైన పదాల నుంచీ, వాక్యాలనుంచీ తాను విడివడి, వద వరిచ్ఛేదానికీ, వాక్యాల్లో వదాలకూర్పుకూ వునాదైన సామాన్యలక్షణాన్ని వ్యాకరణం కల్గివుంటుంది. దీంట్లోనుంచి వ్యాకరణ సూత్రాలనూ, వ్యాకరణశాస్త్రాన్నీ ఏర్పరుస్తుంది. అందుచేత మానవుని ఆలోచన దీర్ఘకాలం సాగిస్తూ వచ్చిన సూత్రీకరణ ఫలితంగా వ్యాకరణం ఏర్పడింది. ఆలోచనయొక్క అద్భుత విజయాలకు యిదొక ఉదాహరణ.

ఈ విషయంలో వ్యాకరణం రేఖాగణితాన్ని జ్ఞప్తికి తెస్తుంది. రేఖాగణితం నిర్దిష్ట వస్తువులనుంచి వేరుబడి కొన్ని సూత్రాలను నిర్మిస్తుంది. పదార్థాలను స్పష్టతలేని వస్తువులుగా భావిస్తుంది. వాటి మధ్యగల సంబంధాలను నిర్దిష్ట పదార్థాల మధ్యగల నిర్దిష్ట సంబంధాలవలెగాక, ఏ మాత్రమూ స్పష్టత లేని వస్తువుల మధ్య సంబంధాలవలె భావిస్తుంది.

కట్టడం ఉత్పత్తితో నేరుగా సంబంధం కలిగివుండక, ఆర్థికవిధానం ద్వారా సంబంధం కలిగివుంటుంది. భాష యిందుకు వ్యతిరేకంగా, మానవుని ఉత్పత్తి కార్యాచరణతో ప్రత్యక్షసంబంధం కలిగివుంది. అలాగే వివిధరంగాల్లోని మానవుని కార్యాచరణతో ఎట్టి మినహాయింపూ లేకుండా భాషకు ప్రత్యక్షసంబంధం వుంది. భాషలోని పదజాలం మార్పుకు అతిత్వరగా లొంగిపోయే సున్నిత స్వభావం కలిగి, దాదాపు ఎప్పుడూ మారుతూ వుంటుంది. ఇంతేకాదు. భాష కట్టడంవలె కాకుండా పునాది నిర్మాణంపక ముందే, పునాదిస్థాయితో సంబంధం లేకుండానే తన పదజాలంలో మార్పుల్ని ప్రవేశపెడుతుంది.

ఇంతేకాదు, భాషలోని పదజాలం కట్టడంవలె పాతదాన్ని నిర్మూలించి,

కొత్తదాన్ని నిర్మించడంద్వారా మార్పు చెందదు. సామాజికవ్యవస్థలోని మార్పులవల్ల, ఉత్పత్తిలోని అభివృద్ధివల్ల, సంస్కృతి, విజ్ఞానం మొదలైన వాటి పెంపుదలవల్ల ఏర్పడిన కొత్తమాటల్ని చేర్చుకోడంద్వారా పదజాలం మారుతూ వుంటుంది. ఇంతేకాదు. భాషలోని పదజాలం నుంచి వాడుకలో లేని కొన్ని పదాలు కాలదోషంవట్టి అదృశ్యమైనా, అంతకంటే చాలా ఎక్కువగా కొత్తపదాలు వచ్చి కలుస్తాయి. మూలపదసంపద మాత్రం చాలామట్టుకు నిలకడగా వుండిపోయి, పదజాలానికి పునాదిగా ఉపయోగపడుతూ వుంటుంది.

ఇది సమంజసమైనదికూడా. అనేక చారిత్రక కాలాలపాటు యీ పదజాలాన్ని విజయవంతంగా ఉపయోగించగలిగినప్పుడు, పదజాలంయొక్క మూలనిధిని ధ్వంసం చేయవలసిన అవసరమేమీలేదు. శతాబ్దాలుగా ఏర్పికూర్చిన మూలపదసంపదను నాశనంచేస్తే తక్కువ వ్యవధిలో కొత్త మూలపదజాలాన్ని తయారుచేయలేకపోవడం, దానివల్ల భాష స్తంభించిపోవడం, ప్రజల మధ్యవున్న సంబంధాలన్నీ పూర్తిగా తెగిపోవడం - ఇదంతా జరిగితీరుతుంది. ఈ సంగతి వేరే చెప్పనక్కర్లేదుకూడ.

పదజాలంయొక్క మూలనిధికంటె చాలా నెమ్మదిగా వ్యాకరణస్వరూపం మారుతూ ఉంటుంది. యుగయుగాల గమనంలో అభివృద్ధి పొందుతూ, భాషలో అంతర్భాగమై పోవడంవల్ల మూలపదజాలం కంటే కూడ బహునెమ్మదిగా వ్యాకరణం మారుతూ వుంది. కాలక్రమేణా వ్యాకరణం కూడ మార్పులు పొందుతుంది. లోటుపాట్లను సరిదిద్దుకుంటుంది. సూత్రాలను అభివృద్ధిచేసుకుంటుంది. వాటిని మరింత సృష్టీకరిస్తుంది. కొత్తసూత్రాలతో పెంపొందుతుంది. కాని వ్యాకరణంయొక్క మౌలికసూత్రాలు మాత్రం చాలా దీర్ఘకాలంనుంచి నిలకడగానే వుండిపోయాయి. చరిత్ర చూపెడుతున్నట్లుగా, ఆ మౌలికసూత్రాలు మరికొన్ని యుగాలపాటు సమాజానికి విజయవంతంగా ఉపయోగపడగలవు.

అందుచేత భాషలోని వ్యాకరణ స్వరూపమూ, మూల పదజాలమూ భాషకు పునాదిగానూ, భాషలోని ప్రత్యేకలక్షణాల సారాంశంగానూ తయారౌతాయి.

భాషను బలవంతాన తారుమారుచేయడానికి ప్రయత్నిస్తే సుస్థిరత్వాన్నీ, అద్భుతమైన ప్రతిఘటననూ ప్రదర్శించినట్టు చరిత్ర చాటుతున్నది. కొంతమంది చరిత్రకారులు యీ యదార్థఘటనను వివరించడానికి బదులు ఊరికే విస్తుపోతారు. నిజానికి అలా విస్తుపోవలసిన అగత్యమేమీలేదు. వ్యాకరణ స్వరూపంయొక్క, మూలపదజాలం యొక్క స్థిరత్వం మీదనే భాషయొక్క స్థిరత్వం కూడా ఆధారపడి వుంటుంది. బాల్కన్ ప్రజల భాషల్ని ఛిన్నాభిన్నం చేయడానికి, ధ్వంసంచేయడానికి,

రూపుమాపడానికి టర్కిష్ దురాక్రమణదారులు వందలసంవత్సరాలపాటు ప్రయత్నించారు. ఆ సమయంలో బాల్కన్ భాషల పదజాలం తీవ్రమైన మార్పులకు గురికావలసివచ్చింది. కొత్త టర్కిష్ పదాలు, ప్రయోగాలు స్వీకరించబడ్డాయి. కొన్ని మాటలు "పోయినవీ", కొన్ని మాటలు "కలిసినవీ" వున్నాయి. అయినా, బాల్కన్ భాషలుమాత్రం యధాస్థానంలో సజీవంగానే ఉన్నాయి. ఎందుకని? ఆ భాషలయొక్క వ్యాకరణ స్వరూపం, మూలపదసంపద మొత్తంమీద నిలకడగా ఉండటమే యిందుకు కారణం.

దీన్నిబట్టి భాష, దాని స్వరూపం ఏదో ఒక యుగంలో మాత్రమే తయారైనట్టు పరిగణించకూడదని తెలుస్తున్నది. భాషిస్వరూపం, వ్యాకరణవ్యవస్థ, మూలపదజాలం - యివన్నీ అనేక శతాబ్దాల కాలంలో రూపొందినవే.

బానిసయుగంకంటే ముందున్న ఆదిమసమాజంలోనే ఆధునికభాషకు అంకురాలు ఏర్పడ్డాయని అనుకోవచ్చు. బహు తక్కువ పదజాలం మాత్రమే వుండటంవల్ల ఆ రోజుల్లో భాష క్లిష్టంగా ఉండేదికాదు. కాని దానికి ఒక స్వంత వ్యాకరణస్వరూపం ఉండేది. ఇది చాలా ప్రాథమికమైనదే కావచ్చుగాని, మొత్తంమీద ఒక వ్యాకరణ స్వరూపమే.

ఉత్పత్తిలో యితోధికమైన అభివృద్ధి, వర్గాలపుట్టుక, వ్రాతపూర్వకమైన భాష బయలుదేరడం, తన పరిపాలనకుగాను ఎంతో ఒకింత నిర్మాణాయుతమైన వ్రాతతో పనిఉండే ప్రభుత్వం ఏర్పడటం, ఇంతకంటేకూడ ఎక్కువ వ్రాతపని అవసరమైన వ్యాపారం వృద్ధిపొందడం, అచ్చుయంత్రాలు రావడం, సాహిత్యం బయలుదేరడం - ఇవన్నీ భాషా వికాసంలో గొప్ప మార్పులు తీసికొచ్చాయి. ఆ రోజుల్లో తెగలు, జాతులు చిన్న చిన్న ముఠాలుగా చీలిపోయి, అటూయిటూ వ్యాపించి, ఒకదాంతో ఒకటి కలిసి సంకరమైపోయాయి. క్రమక్రమేణా, జాతీయభాషలు, ప్రభుత్వయంత్రాంగాలు ఏర్పడసాగాయి. విప్లవ తిరుగుబాట్లు జరిగాయి. పాతసామాజిక వ్యవస్థల స్థానంలో కొత్తవి వచ్చాయి. ఇవన్నీ భాషల్లోనూ, భాషావికాసంలోనూ మరింత పెద్దమార్పులు తీసికొచ్చాయి.

ఏమైనప్పటికీ, ఉన్నదాన్ని ధ్వంసంచేసి, కొత్తదాన్ని నిర్మించడంతో కట్టడం అభివృద్ధిపొందినట్టుగానే భాషకూడా అభివృద్ధి పొందిందనుకోవడం పెద్దపొరబాటవుతుంది. వాస్తవానికి పాతభాషను ధ్వంసంచేసి, కొత్తభాషను ఏర్పర్చుకోవడం మూలంగా భాష అభివృద్ధిపొందలేదు. తనలోని ప్రధానాంకురాలను పోషించుకొని, పెంపొందించుకోవడం ద్వారానే భాష అభివృద్ధి పొందింది. ఇంతేకాదు. భాషయొక్క ఒక గుణం మరో గుణంలోకి మారడమనేది పాతది

ఒక్కసారిగా బ్రద్దలైపోవడంవల్లగానీ, లేక ఒక్కవేటుకి పాతదాన్ని విచ్ఛిన్నంచేసి, కొత్తదాన్ని నిర్మించడంవల్లగానీ జరగలేదు. కొత్తగుణానికి సంబంధించిన అంకురాలను నెమ్మనెమ్మదిగా చాలాకాలంపాటు కూడబెట్టడంవల్లా, పాతగుణానికి సంబంధించిన అంకురాలు క్రమక్రమంగా నాశనమైపోవడంవల్లా భాష కొత్తరూపం తీసుకుంటూ వచ్చింది.

భాషలు దశలు దశలుగా అభివృద్ధి పొందుతూ ఉంటాయనే సిద్ధాంతం మార్క్సిస్టు సిద్ధాంతమనీ, పాతగుణంలోనుంచి కొత్తగుణంలోకి భాష పరిణామం చెందడానికి, ఒక్కసారిగా బ్రద్దలైపోవడం అవసరమంటూ ఒక షరతుగా మార్క్సిజం చెబుతున్నదనీ కొంతమంది అంటున్నారు. ఈ సిద్ధాంతంలో వెదకి పట్టుకుందామన్నా మార్క్సిస్టు లక్షణాలు కనపడటంలేదు. అందుచేత శుద్ధతప్పని వేరే చెప్పనక్కర్లేదు. ఈ దశలవారీ సిద్ధాంతం భాషాపరిణామ చరిత్రలో ఆకస్మిక విధ్వంసాన్ని గుర్తించేదైతే దానికొక నమస్కారం. భాషాభివృద్ధిలో ఆకస్మిక విధ్వంసాన్ని, అమల్లోవున్న భాషను ఆకస్మాత్తుగా నాశనం చేయడాన్నీ, కొత్తభాషను హఠాత్తుగా సృష్టించడాన్నీ మార్క్సిజం ఒప్పుకోదు. ఫ్రాన్సులో "1789-1794 సంవత్సరాలమధ్య భాషలో ఆకస్మాత్తుగా విప్లవంవచ్చిందని లెఫార్ము చెప్పడం సరైనదికాదు. (లెఫార్ము రాసిన **"విప్లవానికి ముందూ, తర్వాత ఫ్రెంచిభాష** అనే పుస్తకం చూడండి) ఆ రోజుల్లో ఫ్రాన్సులో భాషావిప్లవం జరగనే లేదు. ఆకస్మిక విప్లవమనేది అసలేలేదు. అప్పుడు జరిగిందల్లా ఫ్రెంచిభాషలోని పదజాలం బాగా అభివృద్ధి అయింది. కొత్తమాటలు, కొత్త పద ప్రయోగాలు ఏర్పడ్డాయి. వాడుకలోలేని కొన్ని పదాలు పదివేయబడ్డాయి. కొన్ని మాటల అర్థాలు మారిపోయాయి అంతే. అలాంటి మార్పులు మాత్రం భాష యొక్క భవితవ్యాన్ని నిర్ణయించలేవు. వ్యాకరణస్వరూపం, మూలపదజాలం భాషకు ప్రధానమైనవి. ఫ్రెంచి బూర్జువావిప్లవం జరిగిన రోజుల్లో ఫ్రెంచిభాషలోని వ్యాకరణ స్వరూపంగానీ, మూలపదజాలంగానీ ఏమీ మారలేదు. ఎలాంటి ముఖ్యమైన మార్పులూ లేకుండా, అవి, యథాప్రకారంగానే వుంచబడ్డాయి. ఊరికే అలావుంచడమేకాదు. నేటికాలపు ఫ్రెంచిభాషలో కూడా, అవి సజీవంగానే వుంటున్నాయి. అమల్లోవున్న భాషను నాశనంచేసి, కొత్తజాతీయ భాషను సృష్టించాలంటే ("భాషలో ఆకస్మిక విప్లవం") అయిదారు సంవత్సరాలకాలం ఏమీ చాలదు. కొన్ని శతాబ్దాలు కావలసివుంటుంది.

భాష పాతగుణం నుంచి కొత్తగుణంలోకి మారడమనేది విధ్వంసం ద్వారా జరగదనీ, అమల్లోవున్న భాషను నాశనం చేసి, కొత్తభాషను నిర్మించడంద్వారా భాష పరిణామం చెందదనీ, కొత్తగుణానికి సంబంధించిన అంకురాలను క్రమక్రమంగా

కూడబెట్టడంద్వారానూ, పాతగుణానికి సంబంధించిన అంకురాలు క్రమక్రమంగా నాశనమవడం ద్వారానూ మాత్రమే భాష పరిణామం చెందుతుందనీ మార్క్సిజం చాటుతోంది.

ఒక్కసారి విధ్వంసం చేయడంద్వారానే పాతగుణం నుంచి కొత్తగుణంలోకి పరిణామం జరుగుతుందనే సూత్రాన్ని పట్టుకొని ప్రేక్లాడే కాప్రేడ్సుకు ఒకసంగతి చెప్పాలి. భాష యొక్క అభివృద్ధిచరిత్రలో ఆ సూత్రం అన్వయించదు. అంతేగాదు. ఇతర సామాజిక దృగ్విషయాల్లోకూడా, అంటే పునాదికీ, కట్టడానికీ సంబంధించిన విషయాల్లోకూడా యీ సూత్రాన్ని ఎల్లపుడూ అన్వయించడానికి వీల్లేదు. పరస్పర విరుద్ధమైన వర్గాలతో విభజించబడిన సమాజానికి యీ సూత్రం అవసరమేగాని, వరస్పర విరుద్ధమైన వర్గాలులేని సమాజానికి మాత్రం యిది ఉండవలసిన అవసరంలేదు. మనదేశంలోని వ్యవసాయాన్ని 8-10 సంవత్సరాల్లో బూర్జువా వ్యక్తిగత ఆస్తివిధానంనుంచి, సోషలిస్టు సమిష్టి వ్యవసాయ పద్ధతిలోకి మనం మార్చాం. పాత బూర్జువా ఆర్థిక వ్యవస్థను నాశనంచేసి, కొత్త సోషలిస్టు వ్యవస్థను నిర్మించిన విప్లవం ఇది. అయినా, యీ విప్లవం అకస్మాత్తుగా బ్రద్దలై ఒక్కసారిగా జరగలేదు. అప్పటిదాకావున్న వ్యవస్థను కూలదోసి, కొత్త వ్యవస్థను స్థాపించడం ద్వారానే జరగలేదు. దేశమంతటా పాతబూర్జువా వ్యవస్థనుంచి కొత్త సోషలిస్టు వ్యవస్థలోకి క్రమక్రమంగా పరిణామం చెందడం ద్వారానే వ్యవసాయంలో యీ విప్లవం వచ్చింది. రైతాంగంయొక్క సహకారంతో అధికారంలోవున్న పక్షం చొరవతో పైనుంచి విప్లవం తీసుకురావడంవల్లనే యిలాంటి మార్పు సాధ్యమైంది.

చరిత్రలో భాషల్ని సంకరంచేసిన ఘటనలు చాలా ఉన్నాయంటూ విధ్వంసం చేయడంద్వారా కొత్తభాషను సృష్టించవచ్చుననీ, పాతగుణంనుంచి కొత్తగుణంలోకి హఠాత్తుగా మార్పు చెందడంద్వారా కొత్తది ఉద్భవిస్తుందనీ కొందరు చెబుతున్నారు. ఇది కూడా శుద్ధ తప్పే.

భాషను సంకరంచేయడంద్వారా కొద్దిసంవత్సరాల్లోనే చక్కటి ఫలితం కలుగుతుందనుకోడానికి వీల్లేదు. భాషా సంకరమనేది వందలకొలది సంవత్సరాలపాటు చేయవలసిన సుదీర్ఘ కార్యక్రమం. అందుచేత యీ విషయంలోకూడ ఆకస్మిక పరిణామానికి ఆస్కారంలేదు.

ఇంతేకాకుండా, రెండుభాషల్ని సంకరంచేసి మూడో భాష సొకదాన్ని - కొత్తదాన్ని - నిర్మించవచ్చనీ, ఆ కొత్త భాషకు ఆ మొదటిభాషలతో పోలికవుండదనీ, ఆ రెండు భాషల గుణాలకూ విభిన్నమైన గుణం యీ కొత్తభాషకు వుంటుందనీ చెప్పడంకూడ శుద్ధతప్ప. వాస్తవానికి అలా రెండుభాషల్ని సంకరం చేసినప్పుడు,

సామాన్యంగా, ఆ రెండింటిలో ఒకటి పైచేయి సంపాదించుకుంటుంది. ఆ భాషయొక్క వ్యాకరణ స్వరూపం, మూలపదసంపద అలాగే ఉండిపోతాయి. దాని అంతరంగిక పరిణామ సూత్రాలననుసరించి అవి మరింత ముందుకుపోతాయి. రెండోభాష మాత్రం తన గుణాన్ని క్రమక్రమంగా కోల్పోతూ, కొంతకాలం గడిచేసరికి అనలే అదృశ్యమైపోతుంది.

అందుచేత యీ సంకరమనేది కొత్త మూడోభాషను దేన్నీ సృష్టించదు. ఆ కలిసిన భాషల్లోనే ఒకదాన్ని కాపాడుతుంది. ఆ భాష యొక్క వ్యాకరణస్వరూపాన్నీ, మూలపదసంపదనూ నిలబెడుతుంది. అంతరంగిక - పరిణామసూత్రాలననుసరించి ఆ భాష పెంపొందడానికి సహాయపడుతుంది.

ఈ పరిణామంలో పైచేయి సంపాదించిన భాష అడుగున పడిపోయిన భాషనుంచి పదాలను తీసికొని, తన పదసంపదను పెంపొందించుకుంటూ వుంటుందనే మాట వాస్తవం. అంత మాత్రాన, అంటే, యితర భాష నుంచి పదాలను తీసుకున్నంత మాత్రాన యీ భాష క్షీణించదు. పైగా మంచిపుష్టినీ, సౌష్ఠవాన్నీ పొందుతుంది. చారిత్రికాభివృద్ధిలో యితర ప్రజల భాషలనేకం రష్యన్ భాషతో సంకరమయ్యాయి. అలా సంకరమైన ప్రతిసందర్భంలోనూ రష్యన్‌భాషదే పైచేయి అవుతూ వచ్చింది.

రష్యన్‌భాష కూడ యీ పరిణామంలో యితర భాషల పదజాలంనుంచి మాటల్ని తీసుకుంటూ, తన పదజాలాన్ని పెంపొందించుకున్నమాట వాస్తవమే. అందుచేతనే రష్యన్ భాష క్షీణించి పోకుండా మంచి పుష్టినీ, సౌష్ఠవాన్నీ పొందింది.

రష్యన్‌భాష తన వ్యాకరణ స్వరూపాన్నీ, తన మూల పదసంపదనూ కాపాడుకోవడంవల్ల తన జాతీయ స్వరూపాన్ని కూడా ఏమీ కోల్పోలేదు. అంతరంగిక పరిణామసూత్రాన్ని అనుసరించి లోపాలను సరిదిద్దుకుంటూ రష్యన్‌భాష రోజురోజుకూ ముందుకు పోతూనే వుంది.

అందుచేత భాషలు సంకరమౌతాయనే యీ సిద్ధాంతం సోవియట్ భాషాశాస్త్రానికి కొత్తగా సహాయపడేదేమీలేదు. భాషా పరిణామసూత్రాలను అధ్యయనం చేయడం భాషాశాస్త్రంయొక్క ప్రధాన కర్తవ్యమనేమాట వాస్తవమైతే, ఆ కర్తవ్యాన్ని భాషలు సంకరం చెందుతాయనే సిద్ధాంతం నిర్వర్తించలేదు. సరిగదా, అర్థంచేసుకోనూ లేదు; పరిశీలించనూ లేదు; గుర్తించనూ లేదు.

ప్రశ్న : భాషాశాస్త్రానికి సంబంధించిన సమస్యలపై ప్రవచనాత్మక బహిరంగచర్చలను సాగించడం వల్లనేనా?

జవాబు : సరైనదే.

ACC No. 99624
Sri. S. KOTE...
...Hyderabad

చర్చ పూర్తయ్యేసరికి ఈ భాషాశాస్త్ర సమస్యలు ఎలా పరిష్కరించబడతాయో స్పష్టమౌతుంది. అయినా ఇప్పటికే ఈ చర్చలవల్ల చాలామంచి కలిగిందన్నమాట మాత్రం నిర్వివాదం.

ముఖ్యంగా ఈ చర్చల్లో ఒక విషయం బయటపడింది. కేంద్రంలోనూ, రిపబ్లిక్‌లలోనూ కూడ భాషాశాస్త్రానికి సంబంధించిన శాఖల్లో శాస్త్రంతోగానీ, శాస్త్రజ్ఞులతోగానీ, సంబంధం పెట్టుకోకుండా వ్యవహరిస్తున్న పరిపాలన ఒకటి సాగుతోంది. సోవియట్ భాషాశాస్త్రంలోని కార్యకలాపాలను గురించిన అతి స్వల్పమైన విమర్శలనూ, భాషాశాస్త్రంలోని "కొత్త బోధనాపద్ధతి" అని చెప్పబడుతున్న దానిపై అత్యంత బలహీనంగా జరుగుతున్న విమర్శనలను సైతం ప్రముఖ భాషాశాస్త్రజ్ఞులు తీవ్రంగా ఖండించి, ఆవుచేయించారు. వై. మార్ కనిపెట్టిన సిద్ధాంతాలను విమర్శించినందుకూ, మార్ బోధనలయెడ కాస్త అయిష్టం వెల్లడించినందుకూ భాషాశాస్త్ర పరిశోధనల్లో పనిచేస్తున్న రత్నాల్లాంటి పరిశోధకుల్నీ, తదితరుల్నీ వారి స్థానాలనుంచి తొలగించడమో, తగ్గించడమో జరిగింది. యన్.వై. మార్ సిద్ధాంతాన్ని తు.చ. తప్పకుండా అంగీకరించినవారినే, వారివద్ద అనలు సత్తాలేకపోయినా, ఉన్నతపదవుల్లో ప్రవేశపెట్టారు.

పరస్పర విరుద్ధమైన అభిప్రాయాల సంఘర్షణ లేనిదే, విమర్శనా స్వాతంత్ర్యం లేనిదే ఏ శాస్త్రమూ అభివృద్ధి పొందదనీ, రాణించదనీ అందరూ అంగీకరిస్తున్న విషయం. సర్వజనాంగీకారమైన ఈ సూత్రాన్ని నిర్లక్ష్యంచేసి, అతి నిర్దాక్షిణ్యంగా అడుక్కి తొక్కేశారు. ఎప్పుడూ పొరబాట్లు చేయని నాయకులనేవారు కొందరేర్పడ్డారు. వీరు తమమీద ఏ మాత్రం విమర్శా రాకుండా, ముందుగానే జాగ్రత్తవడి, తమ యిష్టంవచ్చినట్టు తలబిరుసుగా ప్రవర్తించసాగారు.

ఒక ఉదాహరణ తీసుకుందాం. "బాకూ కోర్సు" (అంటే బాకూలో యన్.వై. మార్ యిచ్చిన ఉపన్యాసాలు) అనే దాంట్లో చాలా లోపాలు వున్నాయని రచయితే పునర్ముద్రణాన్ని ఆపివేశాడు. అయినా, కొంతమంది నాయకవర్గం సలహామీద (వీళ్ళనే కామ్రేడ్ మెష్‌చానినోవ్ యన్.వై. మార్ "శిష్యుల"ని పిలుస్తున్నాడు) పునర్ముద్రించారు. ఏమీ వెనకాముందు ఆడకుండా, విద్యార్థులు చదువుకోడానికై సిఫార్సుచేసిన సిలబస్‌లో వీటిని కూడా చేర్చారు. అంటే, ఏమీ తప్పులులేని చక్కటి పాఠ్యగ్రంథంలాగ తప్పులతడకయైన ఈ "కోర్సు"ను సిఫార్సుచేసి, విద్యార్థులకు అపచారం చేశారు. కామ్రేడ్ మెష్‌చానినోవ్ నిజాయితీని, ఇతర భాషాశాస్త్రజ్ఞుల నిజాయితీని నేను విశ్వసిస్తున్నాను. లేకపోతే వాళ్ళ ప్రవర్తన విధ్వంసచర్యలతో సమానమైనదని చెప్పేవాణ్ణి.

ఇదంతా ఎలాజరిగింది ? అరక్‌చెయేవ్ పరిపాలన,9 భాషాశాస్త్రంలో

బాధ్యతారహితంగా ప్రవర్తించడాన్నీ, హద్దులు మీరి సంచరించడాన్నీ ప్రోత్సహించి, అలవాటు చేసింది. అందువల్లనే ఇలాంటిది జరిగింది.

ఈ చర్చ జరగడంమాత్రం చాలా మంచిదైంది. ముఖ్యంగా అరక్‌చెయేవ్ హయాంను నలుగురిలోకి తెచ్చి ఎండేసింది; నిర్మూలించింది.

ఇంతేకాదు ఈ చర్చవలన కలిగిన లాభాలు యింకా ఉన్నాయి. భాషాశాస్త్రంలోని పాతపెత్తనాన్ని పూర్తిగా నాశనంచేయడమేగాక, అతిముఖ్యమైన భాషాశాస్త్ర సమస్యలపై ప్రవీణుల్లో వ్యాపించివున్న నమ్మడానికి వీల్లేనంతటి గందరగోళపు అభిప్రాయాలనుకూడా, ఈ చర్చబయటకు తీనుకొచ్చింది: ఈ చర్చ జరక్కముందువాళ్ళు మౌనముద్ర వహించి, భాషాశాస్త్రంలో యేర్పడిన దుస్థితిని నలుగురికీ తెలియనివ్వకుండా కమ్మేసివుంచారు. చర్చ మొదలెట్టిన తర్వాత మౌనం వహించడం సాధ్యంకాలేదు. తమ అభిప్రాయాలేమిటో పత్రికాముఖాన నలుగురికీ చెప్పుకోవలసివచ్చింది. ఫలితం ? యన్.వై. మార్ నేర్పినదాంట్లో వున్న లోపాలు, తప్పలు, అవరిష్కృత నమస్యలు, చిత్తువ్రతిపాదనలు బయటవడ్డాయి. అయితే - చర్చ ప్రారంభించిన తర్వాత మాత్రమే యన్.వై. మార్ శిష్యులు బయటికి వచ్చారెందుకని? - అనే నందేహం వస్తుంది. ఇంతకుముందే ఈ విషయాన్ని వాళ్ళు ఎందుకు వట్టించుకోలేదు ? శాస్త్రజ్ఞులకు తగినరీతిగా, బహిరంగంగా, నిజాయితీగా ఈ విషయాన్ని నలుగురిలోనూ వారు ఎందుకు పెట్టలేదు ?

యన్.వై. మార్ చేసిన "కొన్ని" తప్పుల్ని అంగీకరించినతర్వాత కూడా, తాము మార్క్సిస్టు సిద్ధాంతమని భావిస్తున్న అతని సిద్ధాంతాన్ని "సరిచేయడం" ద్వారానే సోవియట్ భాషాశాస్త్రాన్ని అభివృద్ధి పర్చవచ్చునని అతని "శిష్యులు" భావిస్తున్నట్టుంది. యన్.వై. మార్‌కూ, అతని "మార్క్సిజా"నికీ ఒక నమస్కారం. యన్.వై. మార్‌నిజంగానే మార్క్సిస్టుగా తయారుకావాలని తంటాలుపడ్డాడు. కాని, పాపం! ఆ గమ్యం చేరుకోలేక పోయాడు. "ప్రోలెట్‌కల్ట్స్," "రాపిట్స్"లవలె యితను చేసిందంతా మార్క్సిజాన్ని అతి చులకనచేసి, తప్పులతడకగా తయారుచేయడమే.

యన్.వై. మార్ భాషను ఒక కట్టడంగా పరిగణిస్తూ భాషాశాస్త్రంలో మార్క్సిస్టు సూత్రాలకు విరుద్ధమైన ఒక తప్పుడు సూత్రాన్ని ప్రవేశపెట్టాడు. దాంతో తాను వుక్కిరిబిక్కిరై, భాషాశాస్త్రాన్నికూడ గందరగోళపర్చాడు. ఒక తప్పుడు సూత్రాన్ని ఆధారంచేసుకొని సోవియట్ భాషాశాస్త్రాన్ని ఎన్నడూ అభివృద్ధి చేయలేము.

యన్.వై. మార్ "వర్గ" భాషనుగురించి భాషాశాస్త్రంలో మార్క్సిస్టు సూత్రాలకు విరుద్ధమైన మరో తప్పుడుసూత్రాన్ని కూడా లేవదీశాడు. దాంతో తాను ఉక్కిరిబిక్కిరై, భాషాశాస్త్రాన్నికూడ ఉక్కిరిబిక్కిరి చేశాడు. ప్రజలయొక్క, భాషయొక్క మొత్తం చారిత్రకగమనానికే విరుద్ధమయిన ఒకతప్పుడుసూత్రాన్ని ఆధారంచేసుకుని,

సోవియట్ భాషాశాస్త్రాన్ని ఎన్నడూ అభివృద్ధి చేయలేము.

యన్.వై. మార్ భాషాశాస్త్రంలో మార్క్సిజానికీ విరుద్ధమైన అవిధేయతనూ, ఆత్మస్తుతినీ, తలబిరుసుతనాన్నీ ప్రవేశపెట్టాడు. భాషాశాస్త్రంలో తనకు ముందున్న దాన్నంతనూ, మొత్తంగా, చులకనభావంతో నిరాకరించడానికి ఈ వైఖరే కారణం.

యన్.వై. మార్ తులనాత్మక చారిత్రక పరిశీలనాపద్ధతిని (అంటే వివిధదేశాల, వివిధదశల భాషలను పోల్చి, పరిశీలించే పద్ధతి) "భావవాద"మని దురహంకారంతో నిందించాడు. ఎన్నిలోట్లున్నా ఈ తులనాత్మక చారిత్రక పరిశీలనా పద్ధతి మార్ యొక్క సినలైన భావవాదపు చతుర్లక్షణ విశ్లేషణకంటే చాలా మెరుగు.[10] మొదటిది పనిచేయడానికి ఉత్తేజాన్నిస్తుంది. అంటే కష్టపడి భాషలను అధ్యయనంచేయడాన్ని ప్రోత్సహిస్తుంది. రెండవది (అంటే మార్ సిద్ధాంతం) పాయిదగ్గర నోరెల్లబెట్టుకు పడక్కుర్చీలో కూర్చొని, అప్రతిష్ఠపాలైన చతుర్లక్షణాలనే టీకప్పులలో అదృష్టాన్ని చెబుతుంది.

భాషాకుటుంబాలను అధ్యయనం చేసే వ్రతివద్ధతీ "మూలభాషా" సిద్ధాంతం[11] యొక్క మారురూపమేనని యన్.వై. మార్ దురహంకారంతో తృణీకరిస్తున్నాడు. కాని ఉదాహరణకు స్లావ్‌జాతుల భాషలమధ్యఉన్న సాన్నిహిత్యాన్ని ఎవ్వరూ కాదనలేరు. ఈ జాతులకున్న భాషాబాంధవ్యాన్ని అధ్యయనం చేయడం, భాషయొక్క అభివృద్ధినిగానీ, పరిణామసూత్రాలనుగానీ అధ్యయనంచేయడంలో భాషాశాస్త్రం ఎంతో ఉపకరిస్తుంది. "మూలభాషా" సిద్ధాంతానికీ, దీనికీ పొత్తేలేదన్న సంగతి నేను వేరుగా చెప్పనక్కర్లేదు.

యన్.వై. మార్, ముఖ్యంగా అతని "శిష్యులూ" చెబుతున్నదాన్ని వింటుంటే ఈ యన్.వై. మార్‌కు ముందు అసలు భాషాశాస్త్రమేలేనట్లూ, మార్‌యొక్క "నూతనబోధన"తోనే భాషాశాస్త్రం అవతరించినట్లూ కన్పడుతుంది. పాపం! మార్క్సు, ఎంగిల్సులుకూడా ఇంతకంటే చాల నమ్రస్వభావులు. తత్వశాస్త్రంతోసహా శాస్త్రాలు పొందిన అభివృద్ధివల్లనే తమ గతితార్కిక భౌతికవాదం ఉత్పన్నమైనదని మార్క్సు, ఎంగిల్సులు విశ్వసించేవారు.

కాబట్టి ఈ చర్చ సోవియట్ భాషాశాస్త్రంలోవున్న సిద్ధాంతలోపాలను బయటికి తీసుకురావడం మూలంగా మనకెంతో తోడ్పడింది. భాషాశాస్త్రం యన్.వై. మార్ యొక్క తప్పుల్లో నుంచి ఎంత తొందరగా తప్పించుకు బయటపడితే అంత తొందరగా, ఇప్పుడున్న ప్రతిష్ఠంభనలో నుంచి బయటపడగలుగుతుంది.

భాషాశాస్త్రంలో ఆరక్‌చెయేవ్ హయాంను పోగొట్టడం, యన్.వై మార్ చేసిన తప్పుల్ని నిరాకరించడం, మార్క్సిజాన్ని భాషాశాస్త్రానికి అన్వయింపజేయడం-ఇదే సోవియట్ భాషాశాస్త్రాన్ని నరైన స్థితికి తీసుకురావడానికి మార్గంగా నాకు కన్పడుతోంది.

భాషాశాస్త్రానికి సంబంధించి కొన్ని సమస్యలగురించి కామ్రేడ్ క్రాషేనిన్నికోవాకు ఇచ్చిన జవాబు

1వ ప్రశ్న : భాష పునాదిగాని, కట్టడంగాని కాదని మీవ్యాసం చాలా చక్కగా వివరించింది. అయితే భాషను పునాదిగానీ, కట్టడంగానీ కాని ఒక విశిష్ట దృగ్విషయంగా భావించవచ్చునా ? లేక పునాదికీ, కట్టడానికీ మధ్యమెట్టుగా ఏర్పడిన మాధ్యమిక దృగ్విషయంగా భావించవలెనా ?

జవాబు : కామ్రేడ్ క్రాషేనిన్నికోవా, నీ ప్రశ్నకు జవాబిస్తున్నాను. పునాదివలెనూ, కట్టడంవలెనూ ఒక సామాజిక దృగ్విషయమైన భాషకుకూడా ఈ క్రింది విశిష్ట లక్షణముంది. పునాది, కట్టడాలతోసహా అన్ని సామాజిక దృగ్విషయాలు సమాజానికి ఉపకరించినట్టుగానే, భాషకూడా సమాజానికి ఉపకరిస్తుంది. అయితే అన్ని సామాజిక దృగ్విషయాల్లోనూ అంతర్గర్భితమైవున్న ఈ సాధారణ విషయం మినహా వేరే పోలికలేమీలేవు. ఇదికాక, మిగతావాటిల్లో వివిధ సామాజిక దృగ్విషయాలమధ్య తీవ్రమైన వ్యత్యాసాలు ప్రారంభమౌతాయి.

అసలు విషయమేమిటంటే, సామాజిక దృగ్విషయాలుపైన వివరించిన సాధారణ లక్షణంతోపాటు తమతమ విశిష్టస్వభావాలనుకూడా కలిగివుంటాయి. ఈ విశిష్ట స్వభావాలే ఒకదాన్ని మరొకదానినుంచి వేరువర్చి తెలునుకోడానికి ఉపకరిస్తాయి. శాస్త్రవిజ్ఞానానికి ఈ విశిష్ట లక్షణాలే అన్నిటికంటే ముఖ్యమైనవి. సమాజానికి ఆర్థికంగా ఉపకరించడం, పునాదియొక్క విశిష్టలక్షణాల ప్రయోజనం. సమాజానికి రాజకీయ, న్యాయవిషయిక, కళావిషయిక భావాలను, తదితరభావాలనూ, వాటితోపాటు, తదనుగుణ్యమైన రాజకీయ, న్యాయవిషయిక సంస్థలనూ, తదితర సంస్థలనూ సృష్టించడం కట్టడంయొక్క విశిష్ట లక్షణాల ప్రయోజనం అయినప్పుడు ఇతర సామాజిక దృగ్విషయాలకంటే విభిన్నమైన భాషాశాస్త్రంయొక్క విశిష్ట లక్షణాలేమిటి ? ప్రజలు నిత్య వ్యవహారాలు జరుపుకోడానికీ, ఒకరికొకరు అభిప్రాయాలు తెల్పుకోడానికీ, పరస్పరం అర్థం చేసుకోడానికీ, అన్ని కార్యాచరణరంగాల్లోనూ, అంటే ఉత్పత్తి - ఆర్థిక సంబంధాలు - రాజకీయాలు - విజ్ఞానం - నిత్య సామాజిక జీవనం, రోజువారీ జీవితం - వీటన్నింటిలోనూ సమిష్టికృషి నిర్వహించడానికి సమాజానికి భాష ఉపకరిస్తుంది. భాషకు మాత్రమే ఈ ప్రత్యేక లక్షణాలున్నాయి. అందుకనే భాషాశాస్త్రమనే ప్రత్యేకశాస్త్రంద్వారా భాషను మనం అర్థంచేసుకోవాలి. ఈ ప్రత్యేకలక్షణాలు లేకపోతే భాషాశాస్త్రం ప్రత్యేకమైన ఉనికినే కోల్పోతుంది.

క్లుప్తంగా చెప్పాలంటే భాషను వునాదులతోగానీ, కట్టడాలతోగానీ చేర్చడానికివీల్లేదు.

అంతేగాదు; వునాదికీ, కట్టడానికీ మధ్యవున్న "మాధ్యమిక" దృగ్విషయంగాకూడా భాషను పరిగణించడానికీ వీల్లేదు. అసలు "మాధ్యమిక" దృగ్విషయాలనేవి లేనేలేవు.

అయితే, ఉత్పత్తిసాధనాలవలె సామాజిక ఉత్పత్తిశక్తుల్లో ఒకదాన్నిగా భాషను పరిగణించవచ్చునా ? నిజమే. భాషకూ, ఉత్పత్తిసాధనాలకూ, ఒక పోలిక కూడావుంది. భాషలాగానే ఉత్పత్తిసాధనాలుకూడా వర్గాలయెడ ఒకరకమైన ఉపేక్షాభావాన్ని ప్రదర్శిస్తాయి. సమాజంలోని అన్నివర్గాలకు పాతవాటికీ, కొత్తవాటికీకూడా - ఇవి సమంగానే ఉపకరిస్తాయి. అయితే యింతమాత్రాన భాషను ఉత్పత్తిసాధనాల్లో ఒకటిగా భావించవచ్చునా ? లేదు; అలా భావించడానికి వీల్లేదు.

"భాష పునాదిపైన నిర్మించబడ్డ ఒక కట్టడం" అనే తన సిద్ధాంతం తీవ్రమైన వ్యతిరేకతకు గురిలవుతున్నదని గ్రహించి ఒకప్పుడు యన్.వై. మార్ తన సిద్ధాంతాన్ని "సవరించాల"నుకున్నాడు. ఆ సందర్భంలో "భాష ఒక ఉత్పత్తిసాధనం" అన్నాడు. ఇలా భాషను ఒక ఉత్పత్తిసాధనంగా మార్ పరిగణించటం సరైనదేనా ? కాదు. ఎంతమాత్రమూ కాదు.

అసలు విషయమేమిటంటే భాషకూ, ఉత్పత్తిసాధనాలకూ గల సామ్యం నేను పైన వివరించిన పోలికతోనే ఆఖరైపోతుంది. కాని, మరోవైపు భాషకూ, ఉత్పత్తిసాధనాలకూ మౌలికమైన తేడా వుంది. ఈ తేడా ఏమిటంటే, ఉత్పత్తి సాధనాలు భౌతికసంపదను సృష్టిస్తాయి. భాష దేనినీ ఉత్పత్తిచేయదు. లేక, మాటల్ని మాత్రమే "ఉత్పత్తి"చేస్తుంది. ఇంకా స్పష్టంగాచెప్పాలంటే ఉత్పత్తిసాధనాలు కలిగిన ప్రజలు భౌతికసంపదను సృష్టించగలరు. అదే ప్రజలు ఉత్పత్తిసాధనాలేమీ లేకుండా ఒక భాషను మాత్రమే కలిగివుంటే భౌతికసంపదను సృష్టించలేరు. భాష గనుక భౌతికసంపదను సృష్టించగలిగినట్లయితే వదరుబోతులు ప్రపంచంలో అందరికంటే ధనవంతులు అయ్యేవారనే విషయం సుస్పష్టమే.

2వ ప్రశ్న : మార్క్సు, ఎంగిల్సులు భాషను "ఆలోచనయొక్క ప్రత్యక్ష వాస్తవికత" అనీ "కార్యరూపమైన....యదార్థమైన చైతన్య"[12] మనీ నిర్వచించారు.

మార్క్సు యిలా అన్నాడు : "భాష నుంచి విడివిడి భావాలు జీవించలేవు" మీ వుద్దేశంలో భాషాశాస్త్రం శబ్దార్థ విభాగంతోనూ, శబ్దార్థశాస్త్రంతోనూ, చారిత్రక-శబ్దార్థశాస్త్రంతోనూ, శైలీగతిశాస్త్రంతోనూ ఎంతవరకు జోక్యంపెట్టుకోవాలి ? లేక భాషాశాస్త్రం కేవలం స్వరూప చర్చకు మాత్రమే పరిమితమై వుండాలా ?

జవాబు : శబ్దార్థశాస్త్రం భాషాశాస్త్రంలోని ముఖ్యవిభాగాల్లో ఒకటి. భాషను అధ్యయనం చేయడానికి మాటలయొక్క పదప్రయోగాలయొక్క అర్థం ఎలా మారుతూవచ్చిందో తెలుసుకోవటం చాలా అవసరం కనుక, భాషాశాస్త్రంలో శబ్దార్థ శాస్త్రానికి తగినస్థానం ఉండాలి.

అయినవ్వటికీ, శబ్దార్థశాస్త్రానికి సంబంధించిన సమస్యల్ని పరిష్కరించేటప్పుడు, సమాచారాన్ని ఉపయోగించుకొనేటప్పుడు, దాని ప్రాముఖ్యతను ఎక్కువ అంచనా వేయరాదు. దుర్వినియోగపర్చటం అసలే పనికిరాదు. నాకుతెలిసిన భాషాశాస్త్రజ్ఞులు కొందరు శబ్దార్థశాస్త్రానికి అతిప్రాముఖ్యతనిచ్చి, అలోచనతో అవినాభావ సంబంధంకల్గిన, "అలోచనయొక్క ప్రత్యక్ష వాస్తవికత"యైన భాషను తృణీకరిస్తున్నారు. వీరు భాషనూ, అలోచననూ వేరుచేసి, భాష తన కాలానికిమించి జీవించివుంటుందనీ, భాషలేకుండానే వ్యవహారం జరుపుకోవచ్చనీ వాదనలు చేస్తున్నారు.

యస్.వై. మార్ ఏమంటున్నాడో వినండి.

"ధ్వనిరూపంలో వ్యక్తమౌతుంది కనుకనే భాష జీవించివుంది. అలోచనాక్రమం బహిర్గతం కాకపోయినా జరుగుతూనేవుంటుంది_ వాచకమైనభాష తన విధులను అప్పుడే నూతన పరిశోధనలకు వదిలివేస్తోంది. ఈ నూతన పరిశోధనలు పరిమితిలేకుండా విశ్వవ్యాపితమౌతున్నాయి. అలోచనాక్రమం ఉన్నతస్థాయికివెళ్తూ, తానుపయోగించని అనవసర సంచితాలను వదులుకుంటూ, నూతన స్వభావాలను పొందుతూ భాషను దానిస్థానంలోనుంచి పూర్తిగా తొలగించివేస్తుంది. సహజసిద్ధమైన పదార్థంనుంచి విడివడి తనప్రత్యేక నైపుణ్యాన్ని వృద్ధిచేసుకుంటున్న అలోచనాక్రమమే భవిష్యత్తులో భాషకాగలదు. ప్రకృతిసిద్ధమైన ప్రమాణాలతో సంబంధం కలిగివున్న వాచకభాషసైతం ఈ నూతనభాష తాకిడికి తట్టుకోలేదు" (యస్.వై. మార్ వ్రాసిన సెలెక్టెడ్ వర్క్సునుంచి.)

పైన వివరించబడిన వాక్చమత్కృతినీ, గారడినీ సామాన్య మానవభాషలో అన్వయించుకుంటే ఈ క్రింది నిర్ణయాలు తీయవచ్చు.

1) యస్.వై. మార్ అలోచననీ, భాషనీ వేరుచేస్తున్నాడు.
2) వ్రజిలమధ్య వ్యవహారనిర్వహణ, భాషతో వ్రమేయములేకుండా, అలోచనారూపంలోనే జరగగలదని భావిస్తున్నాడు. అలోచన ప్రకృతిపదార్థంతో సంబంధంలేకుండా స్వతంత్రంగా ఉంటుందనీ, భాష ప్రకృతి ప్రమాణాలతో సంబంధంలేకుండా స్వతంత్రంగా ఉంటుందనీ అనుకుంటున్నాడు.
3) అలోచనను భాషనుండీ, భాషను ప్రకృతిపదార్థం నుండీ వేరుచేయడంతో

యన్.వై. మార్ భావవాదపు ఊబిలోకి దిగబడుతున్నాడు.

ఆలోచనలు వాగ్రూపంలో వ్యక్తంకాక పూర్వమే మానవుని మనస్సులో ఏర్పడతాయనీ, భాషావస్తువు లేకుండానే, భాష అనే డిష్షలేకుండానే, నగ్నస్వరూపంలో అవి ఏర్పడతాయనీ అంటున్నాడు. కాని, యిది పూర్తిగా తప్పు. మానవుని మనస్సులో ఏర్పడే ఆలోచనలన్నీ భాషావస్తువుపై ఆధారపడి, భాషలోని శబ్దాలమీద, సమాసాలమీద ఆధారపడి ఏర్పడతాయి. భాషతో సంబంధంలేకుండా, భాషయొక్క 'ప్రకృతిపదార్థం' తో సంబంధంలేకుండా కేవలం ఆలోచనలేమీ లేనేలేవు. "భాష ఆలోచనయొక్క ప్రత్యక్ష వాస్తవికరూపం" (మార్క్స్). ఆలోచన యొక్క వాస్తవికత భాషారూపంలో వ్యక్తమౌతుంది. ఆలోచనకూ, భాషయొక్క "ప్రకృతి పదార్థానికీ" ఏ సంబంధమూలేదనీ, భాష లేకుండానే ఆలోచన ఉంటుందనీ భావవాదులు మాత్రమే అంటారు.

క్లుప్తంగా చెప్పాలంటే శబ్దార్థశాస్త్రం యొక్క విలువను ఎక్కువ అంచనా వేయడం, దానిని కావలసినదానికంటే అధికంగా ఉపయోగించటం- ఈ రెండు పొరబాట్లవల్ల యన్.వై. మార్ భావవాదంలోకి ఈడ్వబడ్డాడు.

కనుక శబ్దార్థశాస్త్రాన్ని యన్.వై. మారూ, అతని శిష్యులు కొందరూ చేసినట్టు దుర్వినియోగవర్ణకపోతే, అతిశయ ప్రాధాన్యత యివ్వకపోతే శబ్దార్థశాస్త్రం భాషాశాస్త్రానికి ఎంతో ఉపయోగపడుతుంది.

3వ ప్రశ్న : బూర్జువావర్గము - కార్మికవర్గము పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలనూ, భావనలనూ, అలవాట్లనూ, నీతిసూత్రాలనూ కలిగివుంటాయని మీరు సరిగానే వివరించారు. ఈ దృగ్విషయాల వర్గస్వభావము భాషయొక్క శబ్దార్థ విభాగాన్ని తప్పనిసరిగా ఆవరించివుంది. (కొన్ని సందర్భాల్లో - మీ వ్యాసములో చక్కగా నిరూపించబడ్డట్టు భాషయొక్క రూపమైన పదజాలాన్నికూడా ఆవరించివుంది). నిర్దిష్టమైన భాషావస్తువును పరిశీలించేటప్పుడు, మొట్టమొదటగా భాషయొక్క శబ్దార్థవిభాగాన్ని పరిశీలించేటప్పుడు, అది వెలిబుచ్చిన భావనలయొక్క వర్గస్వభావాన్ని గురించి చెప్పవచ్చునా ? ముఖ్యంగా మానవుని ఆలోచనకు సంబంధించిన భాషాప్రయోగాల్ని మాత్రమేగాక వాస్తవికతను గురించిన అతని వైఖరినీ, అతని భాషాప్రయోగాల సందర్భంలో స్పష్టంగా ప్రతిబింబించే వర్గస్వభావాన్ని గూర్చి ప్రస్తావించవచ్చునా ?

జవాబు : ముక్తసరిగా చెప్పాలంటే వర్గాలు భాషను ప్రభావితంచేస్తాయా, అని నీవు తెలిసికోదలిచావు. వర్గాలు భాషకు ప్రత్యేకపదాలను, పదప్రయోగాలను సమకూరుస్తాయా ? తమ వర్గస్వభావాన్ని బట్టి ప్రజలు ఒకేరకమైన మాటలకు,

పదప్రయోగాలకు వేర్వేరు అర్థాలు ఆపాదిస్తారా ? ఇవీ నీవు తెలుసుకోదలచిన విషయాలు.

అవును. వర్గాల ప్రభావం భాషమీద తప్పకుండా పడుతుంది. వర్గాలు ప్రత్యేకమైన పదాలు, పదప్రయోగాలను భాషకు సమకూరుస్తాయి. ఒకేమాటల పదప్రయోగాలు కొన్ని సందర్భాల్లో వేర్వేరు వర్గాలకు వేర్వేరు అర్థాలనిస్తాయి. ఇదంతా నిజమేననడంలో సందేహంలేదు.

అయితే, ఇందులోనుంచి ఈ క్రింది వ్యాఖ్యానం చేయకూడదు. ఈ ప్రత్యేకమైన పదాలు, పదప్రయోగాలు, శబ్దార్థశాస్త్రంలోని తేడాలు ప్రజలందరికీ ఒకే సామాన్యభాషను రూపొందించడంలో చాలా ప్రాధాన్యంకలిగివున్నాయనీ, ఆ భాషయొక్క ప్రాధాన్యతను తగ్గించి, దాని స్వభావానే మార్చగలవనీ మాత్రం భావించరాదు.

మొట్టమొదటి విషయం ఏమంటే అట్టి ప్రత్యేకపదాలు, పదప్రయోగాలు, శబ్దార్థశాస్త్రంలోని తేడాలు భాషలో చాలా తక్కువ. మొత్తం భాషావస్తువులో నూటికి ఒకవంతు కూడా లేవు. కనుక అసంఖ్యాకమైన యితరపదాలు, పదప్రయోగాలు, వాటి శబ్దార్థశాస్త్రం సమాజంలోని అన్నివర్గాలకు చెందినవిగానే ఉంటాయి.

రెండో విషయమేమంటే వర్గన్వభావం కలిగిన ప్రత్యేకపదాలు, పదప్రయోగాలు, ఒక ప్రత్యేకవర్గానికి చెందిన వ్యాకరణసూత్రాల ప్రకారం వాడబడటం లేదు. నిజానికి అట్టివర్గ వ్యాకరణమేలేదు. ప్రజలందరి సామాన్యభాష యొక్క వ్యాకరణసూత్రాల ప్రకారమే యివి కూడా వాడబడుతున్నాయి.

కనుక, ప్రత్యేకపదాలు, వదప్రయోగాలు, శబ్దార్థశాస్త్రంలో విభేదాలు వున్నాయనే విషయం ప్రజలందరికీ సామాన్యభాష కావాలనే విషయాన్ని త్రోసివేయదు. పైగా దాన్ని దృఢపరుస్తుంది.

4వ ప్రశ్న : మార్ మార్క్సిజానికి తప్పుడు వ్యాఖ్యానం చేస్తున్నాడని మీ వ్యాసంలో చక్కగా నిరూపించారు. దీని అర్థం కొత్తతరం వాఙ్మయమైన మాలాంటి భాషాశాస్త్ర పరిశోధకులు మార్ యొక్క భాషాశాస్త్ర విజ్ఞాన వారసత్వాన్ని మొత్తంగా త్రోసివెయ్యాలా ? ఎందుకంటే, మార్ భాషాశాస్త్రంలో విలువైన అనేక పరిశోధనా గ్రంధాలు రాశాడు. (కామ్రేడ్ చికోబావా, సంఘయేవ్ మొదలైనవారు ఆ పుస్తకాలను గురించి చర్చల్లో పేర్కొన్నారు) మేము మార్‌ను విమర్శాత్మకంగా పరిశీలిస్తూనే ఆయన గ్రంథాలనుంచి విలువైనదాన్ని, ఉపయోగకరమైనదాన్ని స్వీకరించకూడదా ?

జవాబు : అవును. తప్పకుండా అలానే చేయాలి. యస్.వై. మార్ పుస్తకాల్లో అన్నీ తప్పులుకావు. అతను భాషాశాస్త్రంలోకి మార్క్సిస్టు సూత్రాలను వక్రరూపంలో

ప్రవేశపెట్టదలచినప్పుడూ, ఒక స్వతంత్ర భాషాశాస్త్ర సిద్ధాంతాన్ని ఏర్పర్చాలనుకున్నప్పుడూ అతిఘోరమైన పొరబాట్లు చేశాడు. కాని యన్.వై. మార్ కొన్ని చక్కటి ప్రతిభావంతమైన పుస్తకాలు రాశాడు. తన సిద్ధాంత సామర్థ్యాన్ని కాస్త అవతలబెట్టి, బాధ్యతతోనూ, సామర్థ్యంతోనూ, కొన్ని భాషల్ని అధ్యయనంచేశాడు. అలాంటి గ్రంథాల్లో విలువైనవీ, ఉపయోగకరమైనవీ చాలా ఉన్నవి. కనుక యన్.వై. మార్ రచనలనుంచి ఉపయోగకరమైనదాన్నీ, విలువైనదాన్నీ గ్రహించాలనడం సరైనదే.

5వప్రశ్న: సోవియట్ భాషా శాస్త్రంలో ఏర్పడ్డ ప్రతిష్ఠంభనకు ప్రధాన కారణాల్లో ఒకటి 'ఫార్మలిజం' అని చాలామంది భాషాశాస్త్రజ్ఞులు అభిప్రాయ బడుతున్నారు. (ఫార్మలిజం అంటే భాషలో శబ్దరూపాలకు, వ్యాకరణసూత్రాలకు, పురాతన పదప్రయోగాలకు అనవసరమైన ప్రాముఖ్యమిచ్చే వాదన॥ అనువాదకుడు) భాషాశాస్త్రంలో ఫార్మలిజం (శబ్దఛాందసత్వం) అంటే ఏమిటి, దాన్ని ఎలా అధిగమించాలి అనే విషయంపై మీ అభిప్రాయం తెలుసుకోవాలని వుంది.

జవాబు : యన్.వై. మార్, అతని శిష్యులూ మార్ యొక్క నూతన సిద్ధాంతాన్ని అంగీకరించని భాషాశాస్త్రజ్ఞులందరికీ శబ్దఛాందనత్వంవుందని ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణ నిరాధారం, అర్థరహితం.

వ్యాకరణం అర్థంలేని అలంకారమని, భాషకు వ్యాకరణ స్వరూపం పునాది అనీ భావించేవారందరూ శబ్దఛాందసులనీ మార్ అభిప్రాయం. కాని, 'నిజానికి, యిది కేవలం తెలివితక్కువ అభిప్రాయం. "నూతన సిద్ధాంతా"న్ని సృష్టించినవారు భాషాశాస్త్రంలోని తమ వ్యతిరేకులతో జరిపే పోరాటంలో తమకు ఉపయోగపడేటందుకుగాను "శబ్దఛాందసత్వం" అనే మాటను సృష్టించారని నా ఉద్దేశం.

సోవియట్ భాషాశాస్త్రంలో ఏర్పడిన ప్రతిష్ఠంభనకు కారణం యన్.వై. మార్, అతని శిష్యులూ కల్పించిన "శబ్దఛాందనత్వం"కాదు. అరక్‌చేవ్ పీఠాధిపత్యం, తత్ఫలితంగా భాషాశాస్త్రంలో ఏర్పడిన సిద్ధాంత లోపాలూ అందుకు కారణం. యన్.వై. మార్ యొక్క శిష్యులే అరక్‌చేవ్ పీఠాధిపత్యాన్ని స్థాపించారు. మార్, అతని సన్నిహిత సహచరులే భాషాశాస్త్రంలో సిద్ధాంత గందరగోళాన్ని ప్రవేశపెట్టారు. ప్రతిష్ఠంభనలో నుంచి బయటపడటానికి అరక్‌చేవ్ పీఠాధిపత్యాన్నీ, మార్ శిష్యులు ప్రవేశపెట్టిన సిద్ధాంత గందరగోళాన్నీ, ఈ రెండింటినీ నిర్మూలించాలి. ఈ దుష్ప్రక్రియలను రెండింటినీ సంహరిస్తేనే సోవియట్ భాషాశాస్త్రం తిరిగి రాచబాటలో పడుతుంది. ప్రపంచభాషాశాస్త్రాల్లో ప్రథమస్థానాన్ని ఆక్రమించుకుంటుంది.

జూన్ 29, 1950

ప్రావ్దా జులై 4, 1950.

కామ్రేడ్లకు జవాబు (కామ్రేడ్ సంఘుయేవ్‌కు)

గౌరవనీయులైన కామ్రేడ్ సంఘుయేవ్,

నీ ఉత్తరం కేంద్రకమిటీద్వారా నిన్ననే నాకందడంవల్ల జవాబివ్వడానికి చాలా ఆలస్యమైంది.

ప్రాంతీయ భాషలపై నేను తీసికొన్న విధానాలను గురించి నీవు చేసిన వ్యాఖ్యానం పూర్తిగా సరైనది.

"వర్గ" భాషలు - మరోవిధంగా చెప్పాలంటే కొన్ని అపభ్రంశ భాషలు - ప్రజానీకానికందరికీ పనికివచ్చేవికావు. సమాజంలో పై అంతస్థులోవుండే కొద్దిమందికి మాత్రమే అవి ఉపయోగపడతాయి. పైగా అటువంటి భాషలకు వ్యాకరణసూత్రాలుగాని, కావలసినంత పదజాలంగాని వుండవు. అందుచేత, అవి, స్వతంత్రభాషలుగా అభివృద్ధి పొందలేవు.

కాని, మాండలికభాషలు ప్రజలకందరికీ తోడ్పడతాయి. వాటికి వ్యాకరణసూత్రాలూ, కావలసినంత పదజాలమూ ఉన్నాయి. అందుచేత కొన్ని మాండలికభాషలు జాతులు అభివృద్ధయ్యే క్రమంలో, ఆ జాతుల స్వతంత్రభాషలుగా అభివృద్ధయ్యే అవకాశమున్నది. ఉదాహరణకు రష్యన్‌భాష యొక్క కుర్స్క్ - ఓరెల్ మాండలికభాషను (కుర్స్క్-ఓరెల్ "సంభాషణ") చూద్దాం. రష్యన్‌భాషకు ఈ కుర్స్క్-ఓరెల్ మాండలికభాష మొదటి పునాది. అలాగే యుక్రేనియన్ భాషకు పోల్టావా-కీవ్ మాండలిక భాష మొదటి పునాది. ఇలా అనేక మాండలిక భాషలు వాటి అభివృద్ధిక్రమంలో జాతీయభాషలతో సమ్మిశ్రితమై, వాటిలో లీనమైపోతున్నాయి.

కొన్ని సమయాల్లో పై సూత్రాలకు భిన్నంగాకూడ జరగవచ్చు. ఆర్థిక పరిస్థితులు అనుకూలించనందువల్ల ఇంకా ఒక జాతిగా రూపొందని వారి భాషను చూద్దాం. జాతి అభివృద్ధి పొందడానికి అవకాశం లేకపోవడంవల్ల జాతి ఛిన్నాభిన్నమైన స్థితిలో, ఆ జాతిభాష కుప్పకూలిపోతుంది. మాండలిక భాషలుకూడా ఒకే ఒకభాషలో సమ్మిశ్రితమవడానికి అవకాశం ఉండదు. అందుచేత అటువంటి మాండలిక భాషలు స్వతంత్రంగా అభివృద్ధిపొంది, ప్రత్యేక స్వతంత్రభాషలుగా తయారౌతాయి. ఇట్టి అభివృద్ధికి మంగోలియన్ భాషను ఉదాహరణగా చూపవచ్చు.

(జులై 11, 1950,
ప్రావ్దా, ఆగస్టు 2, 1950)

కామ్రేడ్స్ డి. బెల్కిన్, ఎస్. పూరర్‌లకు

మీ ఉత్తరాలందాయి. మీరు రెండువిషయాలను గందరగోళపర్చారు. దాంతోపాటు నేను ఒక సమస్యపై క్రాష్‌నెన్నికోవాకు యిచ్చిన సమాధానాన్ని యింకో దానితో కలిపి గందరగోళపర్చారు.

1) యన్.వై. మార్ భాషను (ధ్వనులు) గురించీ, ఆలోచనను గురించీ మాట్లాడుతూ భాషను ఆలోచననుంచి వేరుచేసి పూర్తిగా ఆదర్శవాదంలో పడిపోయాడు. నా జవాబులో ఆ విషయాన్ని విమర్శించాను. దాంట్లోనే మాట్లాడగలిగే మానవులను గురించి నేను చెప్పాను. భాష వున్న మానవులు ఆ భాషాసంపద మీద ఆధారపడే అభిప్రాయాలు ఏర్పర్చుకోగల్గుతారు. భాషానంపద అనేదిలేకుండా అభిప్రాయాలను ఏర్పర్చుకోవడం మాట్లాడేశక్తి వున్నవారికి సాధ్యంకాదు.

ఈ విషయాన్ని మీరు ఒప్పుకోనైనా ఒప్పుకోవాలి. లేదా తోసెయ్యాలి. అలా కాకుండా భాషలేని మానవులను ఊహించి చెపితే, మూగ మనుష్యుల్ని దృష్టిలో పెట్టుకుని, భాషానంవద లేకుండానే అభిప్రాయాలేర్పర్చుకోవచ్చునని మీరనుకుంటున్నారు. నేను దీనిగురించి లోగడ చెప్పలేదు; చెప్పవలసిన అవసరంకూడాలేదు. ఎందుకంటే భాషాశాస్త్రాన్ని గురించి తెలుసుకోవలసివచ్చినప్పుడు మనం దృష్టిలో పెట్టుకోవలసింది మాట్లాడగల ప్రజల్నిగురించేగాని, చెవిటి, మూగలాంటి మాట్లాడటం తెలియని ప్రజలను గురించి కాదు.

మీరు, మనం చర్చిస్తున్న విషయాన్నిగాక, మరోకొత్త విషయాన్నిప్రస్తావించారు.

2) కామ్రేడు బెల్కిన్ వ్రాసిన ఉత్తరం ప్రకారం అతను "మాటలభాష"నూ, "సైగలభాష"నూ (యన్.వై. మార్ ప్రకారం 'చేతిభాష') ఒకేరకంగా చూస్తున్నాడు. "మాటలభాష"నూ, "సైగలభాష"నూ సమానస్థాయిలో చూస్తున్నాడు. మానవ సమాజానికి ఒకప్పుడు "మాటలభాష" అనేది లేదనీ, ఆ రోజుల్లో "సైగలభాష" యిప్పటి "మాటలభాష" యొక్క పాత్రనే నిర్వర్తించిందనీ, తర్వాతనే "మాటలభాష" ఉద్భవించిందనీ కామ్రేడ్ బెల్కిన్ అభిప్రాయం.

కామ్రేడ్ బెల్కిన్ అలా అనుకుంటే, అతను చాలా పెద్దపొరపాటును జేస్తున్నాడని గుర్తించాలి. ఎందుకనంటే మానవసమాజం పుట్టినప్పటినుంచీ ఒకరినొకరు అర్థంచేసుకోడానికి "మాటల భాషను, లేక ధ్వనులభాషను" ఉపయోగిస్తూనే ఉన్నారు. చరిత్ర తెలిసినంతవరకు "ధ్వనుల భాష గానీ, మాటల భాష" గానీ లేని సమాజాన్ని మనం ఎరిగివుండలేదు. మానవసమాజ చరిత్రలో

ధ్వనులభాష కూడా లేని ప్రజల్ని మనం చూడలేదు. ఆ ప్రజలు ఎంత వెనుకబడివున్న వారైనానరే, ఆస్ట్రేలియా ఆదిమ నివాసులకన్నా వెనుకబడ్డవారైనానరే, క్రిందటి శతాబ్దానికిచెందిన "టియర్రా డెల్ఫ్యూగన్స్" కన్నా వెనుకబడ్డవారుకూడా "ధ్వనుల భాషను" కలిగియున్నారు. మానవసమాజ చరిత్రలో "ధ్వనులభాషే" మానవసమాజాన్ని జంతుసమాజం నుంచి ముందుకు తీసుకొచ్చింది. ఆ "ధ్వనులభాష"వల్లనే మానవులు కొన్ని తెగలుగా ఏర్పడి, తమ మేధస్సును అభివృద్ధి వర్చుకొని సాంఘికోత్పత్తిని నిర్మాణరూపంలో పెట్టుకుని, ప్రకృతిపై విజయవంతంగా పోరాటంసాగించి, నేటి అభివృద్ధికర పరిస్థితికి సమాజాన్ని తీసుకురాగలిగారు.

ఇలాంటప్పుడు "మాటలభాష"తో పోల్చిచూస్తే "సైగలభాష"కు చాలాతక్కువ ప్రాధాన్యముందని చెప్పాలి. సరిగా చెప్పాలంటే "సైగలభాష" అనేది అసలు భాష కాదు. భాషలో ఒక భాగం కూడా కాదు. "ధ్వనులభాష" స్థానాన్ని యిది తీసుకోలేదు. "ధ్వనులభాష"కు సహాయకారిగా - అదికూడా చాలా తక్కువ పరిమితుల్లో ఉపయోగపడుతుంది. మానవుడు తాను మాట్లాడేటప్పుడు యేదైనా ఒక విషయాన్ని నొక్కిచెప్పాల్సివచ్చినప్పుడు మాత్రమే ఈ సంజ్ఞల్ని ఉపయోగిస్తాడు. అందుచేత ఈ "సైగలభాష"ను "ధ్వనులభాష"తో ఏరకంగానూ పోల్చడానికి వీల్లేదు. పురాతనకాలపు కొయ్యనాగలిని ఆధునిక కాలపు ట్రాక్టరుతో పోల్చడం ఎలా సాధ్యంకాదో, అలాగే యిది కూడా సాధ్యంకాదు.

3) మీకు మాట్లాడలేని చెవిటి, మూగవాళ్ళమీదే భాషాశాస్త్రంకన్నా ఎక్కువ అభిరుచి ఉన్నట్టు స్పష్టంగా కన్పడుతోంది. అందుచేతనే నాకు యిలాంటి ప్రశ్నలు పంపారు. మీరు గట్టిగా పట్టుపడితే, మీరడిగినదానికి సమాధానం చెప్పకుండా వుండలేను. చెవిటి, మూగ వాళ్ళ విషయం చూద్దాం. వాళ్ళ మేధస్సు పనిచేస్తుందా ? వాళ్ళకు ఆలోచనలుంటాయా ? తప్పకుండా ఉంటాయి, వాళ్ళ మేధస్సు పనిచేస్తుంది. మూగవాళ్ళకు నాలుక లేదు కాబట్టి, భాషాసంపదపై ఆధారపడివాళ్ళ ఆలోచనలుండవు. అంటే దీని అర్థం మూగవాళ్ళు ప్రకృతిసూత్రాలకు విరుద్ధంగా "ఉత్త అభిప్రాయాలు" ఏర్పర్చుకుంటారనా ? ఎన్నటికీకాదు. మూగవాళ్ళ ఆలోచనలు వాళ్ళు చూచే చిత్రాలవైనా, పాందే స్పర్శవల్లా, దైనందిన జీవితంలో వాళ్ళేర్పర్చుకొనే అభిప్రాయాలవల్లా యేర్పడతాయి. దృష్టి, స్పర్శ, రుచి, వాసనలద్వారా మానవులతో వాళ్ళకున్న సంబంధాన్ని బట్టి వాళ్లకు ఆలోచనలేర్పడతాయి. ఇంతకుమినహా, మరోవిధమైన ఆలోచన అనేది లేనేలేదు.

జులై 22, 1950,
ప్రొవ్డా ఆగస్టు 2, 1950

కామ్రేడ్ ఎ. భోలపావ్‌కు

మీ వుత్తరం అందింది.

పనివత్తిడివల్ల జవాబు ఆలస్యంగా రాస్తున్నాను. మీ ఱాబు రెండు విషయాలపై ఆధారపడి వ్రాసినట్లుంది. 1) ఒక గ్రంథకర్త ఒక చారిత్రక సమయంలో వ్రాసిన విషయాన్ని ఆ చారిత్రక సమయానికి సంబంధించని సమయాల్లో కూడా ఉల్లేఖించవచ్చును. 2) చారిత్రికాభివృద్ధిలో సమకూర్చబడిన మార్క్సిస్టుసూత్రాలు అన్నికాలాలకూ ఉపయోగపడతాయి. వాటిని మార్చడానికి వీల్లేదు.

మీరు చెప్పిన ఈ రెండువిషయాలూ శుద్ధతప్పే.

కొన్న ఉదాహరణలు చూద్దాం.

1) క్రిందటిశతాబ్దపు నాల్గోదశాబ్దంలో గుత్తపెట్టుబడిదారీవిధానం ఇంకా అభివృద్ధి కాలేదు. పెట్టుబడిదారీవిధానం తాపీగా అభివృద్ధి అవుతున్నరోజులవి. కొత్తప్రాంతాలకు కూడా అప్పుడే పాకుతోంది. పెట్టుబడిదారీ విధానంలోని 'అసమాన అభివృద్ధి సూత్రం' యింకా స్పష్టంగా బయటపడలా. అందుచేత మార్క్సు, ఎంగిల్సులు సోషలిస్టువిప్లవం విజయం పొందాలంటే అన్ని దేశాలూ కలిసి, ఒకేసారి పెట్టుబడిదారీవిధానంపై దెబ్బకొట్టాలని చెప్పారు. ఈ నిర్ణయం మార్క్సిస్టుల కందరికీ ఒక మార్గదర్శకసూత్రంగా తయారైంది.

కాని, 20వ శతాబ్దపు మొదటిరోజుల్లో, ముఖ్యంగా మొదటి ప్రపంచపు యుద్ధకాలంలో పెట్టుబడిదారీవిధానం, గుత్తపెట్టుబడిదారీ విధానంగా తయారైంది. అభివృద్ధిపొందే పెట్టుబడిదారీ విధానం క్షీణించిపోయే పెట్టుబడిదారీవిధానంగా తయారైంది. మొదటి ప్రపంచయుద్ధం ప్రపంచ సామ్రాజ్యవాదరంగంలోని బలహీనతలనన్నిటినీ బయటపెట్టింది. పెట్టుబడిదారీ విధానంలోని అసమాన అభివృద్ధి వలన వివిధదేశాల్లో, వివిధ సమయాల్లో సోషలిస్టు విప్లవం విజయంపొందే అవకాశం ఏర్పడింది. ఈ నూతన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని లెనిన్ మార్క్సిస్టు సూత్రాల నన్వయించి ఒకేదేశంలో సోషలిస్టువిప్లవం విజయం పొందడానికి అవకాశమున్నదనీ, అన్నిదేశాల్లోనూ, లేక చాలా ఎక్కువదేశాల్లోనూ ఒకేసారి విజయంపొందడం సాధ్యపడదనీ స్పష్టంచేశాడు. వివిధదేశాల్లో వివిధసమయాల్లో విప్లవం పరిపక్వత పొందడంవల్ల నూతన చారిత్రికపరిస్థితుల్లో మార్క్సు, ఎంగిల్సుల సూత్రం అన్వయించదని స్పష్టపర్చాడు.

సోషలిస్టు విప్లవవిజయం విషయంలో, యిక్కడ మనం రెండు అభిప్రాయాలు చూస్తున్నాం. ఈ రెండూ పరస్పర విరుద్ధమైనవి. ఒకదానినొకటి తోసివేస్తోంది.

ఏసమయంలో, ఏ చారిత్రక పరిస్థితుల్లో విషయాలు చెప్పబడ్డాయో తెలుసుకోలేని చాదస్తులు (వున్తకాల్లో విషయాలు పట్టుకొని వేలాడేవారు, మరియు తాళ్‌ముడిస్తులు) కొంతమంది విషయం లోతుల్లోకి వెళ్ళి సారాన్ని లర్థంచేసుకోకుండా ఈ రెండింటిలో యేదో ఒకటి తప్పయి వుంటుందని యాంత్రికంగా అనుకోవచ్చు. అందుచేత, ఆ రెంటిలో ఒకదాన్ని తోసేసి, రెండోదాన్ని నర్వకాల, నర్వావస్థల్లోనూ ఉపయోగించాలని వాదిస్తున్నారు. కాని ఈ చాదస్తులు తప్పుగా వాదిస్తున్నారని మార్క్సిస్తులకందరికీ తెలుసు. ఈ రెండు నిర్ణయాలు కూడా వాటి వాటి చారిత్రక సమయాల్లో సరైనవే. కాని ఒక షరతుపైన మాత్రమే. మార్క్సు, ఎంగిల్సులు చేసిన నిర్ణయం గుత్తపెట్టుబడిదారీ విధానం అభివృద్ధికాని రోజులకు పనికివచ్చేది. లెనిన్ నిర్ణయం గుత్తపెట్టుబడిదారీ విధానం అమల్లోవున్నప్పుడు పనికివచ్చేది.

2) ఎంగిల్సు "యాంటీడూరింగ్"లో ఒక విషయం చెప్పాడు. సోషలిస్తు విప్లవానంతరం రాజ్యాంగయంత్రం అదృశ్యంకాక తప్పదన్నాడు. మనదేశంలో సోషలిస్తు విప్లవం విజయంపొందగానే, మనపార్టీలోని చాదస్తులు ఎంగిల్సు చెప్పినదాన్ని ఆధారంచేసుకొని, రాజ్యాంగయంత్రం అదృశ్యంకావడానికి పార్టీ తగినచర్యలు తీసుకోవాలనీ, పరిపాలక యంత్రాంగాన్ని రద్దుచేయాలనీ, సైన్యాన్ని రద్దుచేయాలనీ వాదించడం మొదలుపెట్టారు.

కాని, అప్పటి అంతర్జాతీయ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని, సోవియట్ మార్క్సిస్తులు ఈ వాదనను అంగీకరించలేదు. కారణమేమంటే సోషలిస్తు విప్లవం ఒకే ఒకదేశంలో విజయవంతమైనప్పుడు, ఆ దేశం చుట్టూ పెట్టుబడిదారీ ప్రభుత్వాలు పరిపాలన సాగిస్తున్నప్పుడు, సోషలిస్తుదేశాన్ని ఏవిధంగానూ బలహీనపర్చగూడదు. సోవియట్ రాజ్యాంగయంత్రాంగాన్నీ, పరిపాలనా సంస్థల్నీ గూఢచారి యంత్రాంగాన్నీ, సైన్యాన్నీ, యింకా బలపర్చుతోవాలి. సోషలిస్తుదేశం నాశనంచేయబడకుండా ఉండాలంటే చేయవలసినవని యిదే. ఎంగిల్సు చెప్పినసూత్రం అన్నిదేశాల్లోనూ సోషలిజం విజయవంతమైనప్పుడే అన్వయిస్తుందికాని, ఒకే ఒక దేశంలో సోషలిజం విజయంపొంది, చుట్టూ పెట్టుబడిదారీ దేశాలున్నప్పుడు అన్వయించదని రష్యన్ మార్క్సిస్తులు నిర్ణయించుకున్నారు.

సోషలిస్తు రాజ్యాంగయంత్రాంగాన్ని గురించి మనం యిక్కడ రెండు సూత్రాల్ని స్పష్టంగా చూస్తున్నాం. ఇందులో ఒకటి మరోదాన్ని తోసివేస్తోంది.

దీన్ని పట్టుకొని మన చాదస్తులు కొంతమంది ఈ రెండుసూత్రాల్లో ఏదో ఒకటితప్పనీ వీటిలో ఒకదాన్ని తోసేసి రెండోదాన్ని నర్వకాలనర్వావస్థల్లోనూ, అన్వయించాలనీ చెబుతారు. కాని ఈ చాదస్తులు తప్పుదారిని పోతున్నారని

మార్క్సిస్టులంతా తెలుసుకోవాలి. ఎందువల్లనంటే; ఈ రెండు సూత్రాలూ సరైనవే. కాని, అన్ని సమయాల్లోనూ, అన్ని పరిస్థితుల్లోనూ కాదు. ఏ కాలమాన పరిస్థితుల్లో ఆ సూత్రం చెప్పబడిందో ఆ కాలమాన పరిస్థితులకు అది సరైనదే. ఒకే ఒకదేశంలో సోషలిజం విజయం పొందినప్పుడు సోవియట్ మార్క్సిస్టులు చెప్పిన సూత్రం సరైనదౌతుంది. చాలా ఎక్కువదేశాల్లోగాని, లేక అన్నిదేశాల్లోగాని సోషలిజం విజయం పొందినప్పుడు ఎంగిల్స్ చెప్పినసూత్రం సరైనదౌతుంది.
ఇలాగే ఎన్నైనా ఉదాహరణలివ్వవచ్చు.

భాషాసమస్యపై స్టాలిన్ యిచ్చిన వివిధ వివరణలపై కామ్రేడ్ ఖోలపావ్ వ్రాసిన ఉత్తరంకూడా ఈ శ్రేణికి చెందినదే.

"మార్క్సిజం' - భాషాశాస్త్ర సమస్యలు" అన్న పుస్తకంలో స్టాలిన్ యిచ్చిన వివరణను ఖోలపావ్ ఈ నందర్భంలో ఉదహరిస్తున్నాడు. రెండుభాషలు సంకరమైనప్పుడు అందులో ఒక భాషే విజయవంతగా బయటపడుతుంది. రెండవది నశించిపోతుంది. అంతేకాని, ఈ సంకరంవల్ల మరోభాష ఉద్భవించదు. ఆ రెండుభాషల్లోనూ ఒకటి మాత్రమే ఈ సంకరంవల్ల మిగులుతుంది. సోవియట్ కమ్యూనిస్టుపార్టీ (బోల్షివిక్) 16వ కాంగ్రెసుకు రిపోర్టు యిస్తూ స్టాలిన్ మరోవిధంగా చెప్పాడంటున్నాడు ఖోలపావ్. ఆ రిపోర్టులో ఉన్నది యిది : ప్రపంచవ్యాపితంగా సోషలిజం విజయం పొందినప్పుడు, సోషలిజం బలాన్ని సమకూర్చుకొని ప్రజల దైనందిన జీవితంలో ఒక భాగమైనప్పుడు, వివిధ జాతీయ భాషలూ సంకరమై మరో నూతనభాష ఉద్భవిస్తుందనీ, రష్యన్ భాష, జర్మన్‌భాష గాక, మరొక కొత్తభాష తయారౌతుందనీ చెప్పబడింది. ఖోలపావ్ ఈ రెండు సూత్రాలనూ పోల్చాడు కాని, ఒకదాంతో ఒకటి ఏకీభవించడంలేదు. ఒకదానికొకటి చుక్కెదురుగా కన్పడుతోంది. దీంతో ఖోలపావ్ తన ఉత్తరంలో యిలా వ్రాశాడు. **"మార్క్సిజం - బాషాశాస్త్ర సమస్యలు'** ' అన్న పుస్తకంలో రెండు భాషల సంకరంవల్ల మూడోభాష వుద్భవించదని మీరు వ్రాశారు. కాని, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ 16వ కాంగ్రెసులో యిచ్చిన రిపోర్టులో కమ్యూనిస్టు సమాజంలో వివిధభాషలూ సంకరమై, మరో కొత్తభాషగా తయారౌతాయని చెప్పారు. ఈ రెండోసూత్రమే నాకు బాగానచ్చింది"

ఈ రెండు సూత్రాల్లోవున్న వైరుధ్యాన్ని ఖోలపావ్ కనిపెట్టి, ఈ రెంటిమధ్యా వున్న వైరుధ్యాన్ని తగ్గించాలనుకున్నాడు. అందుకోసం ఈ రెండింటిలోనూ ఒక సూత్రాన్ని తప్పని తోసేసి, రెండోదాన్ని పట్టుకు వ్రేళ్ళాడాలనుకుంటున్నాడు. కాని, యే సూత్రం సరైనదో తెలియక గిజగిజలాడుతున్నాడు. ఏయే సమయాలకు ఉద్దేశింపబడి ఈ సూత్రాలు చెప్పబడినవో, ఆయాసమయాలకు ఈ సూత్రాలు సరైనవేనని మాత్రం

కామ్రేడ్ భోలాపావ్ తెలుసుకోలేక పోయాడు. సమస్యలోతుల్లోకి వెళ్ళి పరిశీలించని ఛాందసులెప్పుడూ ఇదేవిధంగా యాంత్రికంగా ఉల్లేఖనాలు ఉదహరిస్తారు. ఆ ఉల్లేఖనల చారిత్రకకాలం గురించి పట్టించుకోరు. ఫలితంగా ఒక గందరగోళపరిస్థితిలో పడిపోతారు. అసలు వాస్తవిక విషయాలను చూస్తే గందరగోళ పరిస్థితేమీ లేదు. స్టాలిన్ "మార్క్సిజం భాషాశాస్త్ర సమస్యలు" అన్న పుస్తకంలో యిచ్చిన సూత్రమూ, 16వ కాంగ్రెసుకిచ్చిన రిపోర్టులో వున్న సూత్రమూ రెండూ రెండుయుగాలకు సంబంధించినవి. అందుకనే రెండురకాల సూత్రాలు చెప్పవలసివచ్చింది.

స్టాలిన్ తన పుస్తకంలో యిచ్చిన సూత్రం ప్రపంచవ్యాపితంగా సోషలిజం విజయం పొందనిరోజుల్లోనూ, దోపిడీచేసే వర్గాలు యింకా అధికారంలోవున్న రోజుల్లోనూ, మన జాతీయ అణచివేత, వలస అణచివేత సాగుతూన్న రోజుల్లోనూ, వివిధజాతులమధ్య తగాదాలు నడుస్తూ ఒక జాతిపై మరోజాతి పెత్తనం చేసే రోజుల్లోనూ, వివిధజాతుల మధ్య సమానత్వంలేని రోజుల్లోనూ అన్వయిస్తుంది. కారణమేమంటే, అటువంటి సమయంలో, ఒకజాతిపై యింకోజాతి పెత్తనం చేయడానికి పూనుకున్నప్పుడే రెండుభాషల సంకరమనేది జరుగుతుంది. వివిధజాతుల మధ్య శాంతియుత సహకార సంబంధాలుండవు. అందుచేత కొన్ని భాషలు నలిగిపోతాయి. కొన్ని పైకివస్తాయి. ఆ పరిస్థితుల్లో ఓడిపోయినభాషలు, గెలిచిన భాషలుమాత్రమే వుండగలవు. పై పరిస్థితుల్ని దృష్టిలో పెట్టుకునే రెండుభాషలు సంకరమైనప్పుడు మూడోభాష ఉద్భవించదనీ, అందులో ఒకటి నాశనంచేయబడి, రెండోది విజయం పొందుతుందనీ స్టాలిన్ తన పుస్తకంలో వ్రాశాడు.

ఇక స్టాలిన్ 16వ పార్టీ కాంగ్రెసులో యిచ్చిన రెండోసూత్రాన్ని చూద్దాం. వివిధభాషల సంకరంవల్ల కొత్తభాష ఉద్భవిస్తుందని ఆ సూత్రం చెబుతున్నది. ఈ సూత్రం సోషలిస్వయుగానికి అన్వయించేది. అంటే ప్రపంచవ్యాపితంగా సోషలిజం విజయంపొందినప్పుడు, ప్రపంచ సామ్రాజ్యవాదం పూర్తిగా నాశనం చేయబడినప్పుడు, దోపిడీచేసే వర్గాలు కూలద్రోయబడ్డప్పుడు, జాతీయవలన దోపిడీవిధానం తుడిచివేయబడ్డప్పుడు, వివిధజాతులమధ్య తగాదాలకు, దోపిడీలకు బదులు సహకార సంబంధాలు ఏర్పడినప్పుడు జాతుల సమానత్వాన్ని అమలుపర్చినప్పుడు, కొన్ని భాషల్ని తొక్కివేయడం అనే విధానం నాశనం చేయబడ్డప్పుడు, వివిధజాతుల మధ్య సహకారం సౌమ్యంగా సాగుతున్నప్పుడు ఈ సూత్రం అన్వయిస్తుంది. అటువంటి పరిస్థితుల్లో ఒక భాష మరోభాషకు సహాయంచేస్తూ, ఒకదాన్ని బట్టి రెండోది పెంపొందుతుంది. అంతేగాని, అప్పుడు కొన్ని భాషలు నాశనం చేయబడటమనేది, కొన్ని భాషలు విజయంపొందటమనేది లేనేలేదు. అప్పుడు రెండుభాషల సంకరమన్న సమస్యగానీ,

ఒకటి నాశనం చేయబడి మరొకటి గెలవడమన్న సమస్యగానీ రాదు. అప్పుడు వందలకొలది జాతీయభాషలు సంకరమౌతాయి. వివిధజాతులమధ్య దీర్ఘకాల ఆర్థిక రాజకీయ, వైజ్ఞానిక సహకారం కొనసాగుతుంది. తద్వారా ఖండాలవారీగా కొన్ని జోనల్‌భాషలు యేర్పడతాయి. వాటి నుండి ఒకే ఒక అంతర్జాతీయ భాష ఏర్పడుతుంది. అది జర్మన్‌భాషికాదు; రష్యన్ భాషికాదు; ఇంగ్లీషుభాషికాదు. వివిధ జాతీయ జోనల్ భాషలలోని మంచినంతటినీ జీర్ణించుకున్న ఒక నూతన అంతర్జాతీయ భాష ఉద్భవిస్తుంది.

కాబట్టి ఈ రెండు సూత్రాలూ రెండు యుగాలకు సంబంధించినవి. ఆయా యుగాలకు ఆ సూత్రాలు సరైనవికూడాను. ఈ రెండు సూత్రాలూ ఒకదాంతో ఒకటి భేదించకుండా వుండాలనీ, ఒకదానినొకటి తోసెయ్యకుండావుండాలనీ వాదించడం అర్థంలేనివిషయం. ఇది ఎలావుంటుందంటే పెట్టుబడిదారీ సమాజానికీ, సోషలిస్టు సమాజానికీ భేదం ఉండకూడదనీ, సోషలిస్టు సమాజం పెట్టుబడిదారీ సమాజాన్ని తోసివారవేయకూడదని వాదించినట్టుగా వుంటుంది.

మార్క్సిజాన్నీ, వివిధ మార్క్సిస్టుసూత్రాలనూ, చాదస్తులు, ఎన్నడూ మారని చాదస్తాలసంపుటిగా మాత్రమే చూస్తారు. సమాజపరిస్థితుల్లో మార్పువచ్చినా ఆ చాదస్తాలను పట్టుకొనే వ్రేళ్ళాడాలంటారు. మార్క్సిస్టు సూత్రాలన్నిటినీ కంఠోపాఠంపడితే, వరుసావావీలేకుండా ఆ సూత్రాలను అన్నికాలాలలోనూ, అన్నిదేశాలకూ అన్వయించవచ్చునని యిటువంటి చాదస్తులు ఊహిస్తారు. తాము చదివేదేమిటో అర్థంచేసుకోలేని మార్క్సిస్టు సూత్రాల బట్టీరాయుళ్లు మాత్రమే యిటువంటి చాదస్తానికి లోనౌతారు.

ప్రకృతియొక్క, మానవసమాజంయొక్క అభివృద్ధి సూత్రాలను చెప్పే శాస్త్రమే మార్క్సిజం. దోపిడీచేయబడే ప్రజల విప్లవశాస్త్రమే మార్క్సిజం. అన్ని దేశాలలోనూ సోషలిజానికి విజయం సాధించి, కమ్యూనిస్టు సమాజాన్ని స్థాపనజేసే శాస్త్రమే మార్క్సిజం. మార్క్సిజం ఒకశాస్త్రంగా అభివృద్ధి పొందకుండా ఆగిపోదు. అభివృద్ధి పొందుతుంది. నూతన అనుభవాలతోనూ, నూతన విజ్ఞానంతోనూ ఇంకా ఉన్నతస్థాయిని అందుకొంటుంది. కాలంగడచినకొద్దీ, పరిస్థితులు మారినపుడు నూతన చారిత్రిక పరిస్థితులకనుగుణంగా పాతసూత్రాలను వదలివేసి, కొత్తసూత్రాలను ప్రవేశపెట్టవలసి వస్తుంది. ఎప్పుడూ మారని సూత్రాలూ, నిర్ణయాలూ వుంటాయనీ, అవి సర్వకాల సర్వావస్థలలోనూ అన్వయిస్తాయనీ మార్క్సిజం అంగీకరించదు. మార్క్సిజం చాదస్తానికి పరమశత్రువు.

జులై 28, 1950, ప్రావ్దా, ఆగస్టు 2, 1950

వివరణలు

1) **మార్క్సిజం - భాషా శాస్త్ర సమస్యలు** అనే స్టాలిన్ వ్యాసం 1950 జూన్ 20వ తేదీన ప్రావ్దా పత్రికలో ప్రచురింపబడింది. ఈ వ్యాస ప్రచురణకు ముందే ప్రావ్దాలో సోవియట్ భాషాశాస్త్ర సమస్యలపై చర్చసాగుతోంది. ఈ చర్చలలో భాగంగానే, సోవియట్ విద్యార్థుల బృందమొకటి అడిగిన ప్రశ్నలకు జవాబుగానూ, ప్రావ్దాలో అప్పటికే ప్రచురితమైన వ్యాసాలకు జవాబుగానూ కామ్రేడ్ స్టాలిన్ ఈ వ్యాసం రాశారు. ఆ వ్యాసాల రచయితలు శీర్షికలు వివరాలు : యుక్రేనియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సభ్యుడు బాలాబోవ్స్కీ వ్యాసం **"భౌతికవాద భాషాశాస్త్రమార్గంలో"**, నిఖిఫొరొవ్ వ్యాసం, **"రష్యన్ భాషాశాస్త్ర చరిత్ర - మార్ సిద్ధాంతం"**, కుద్రియాకత్సేవ్ మరికొందరు రాసిన వ్యాసం, **"భాషకు గల వర్గ స్వభావ సమస్యగురించి."** పుట 1.

2) కారల్‌మార్క్స్ - ఫ్రెడరిక్ ఏంగిల్స్ "రచనలు" జర్మన్ ప్రతి. బెర్లిన్ 1958. మూడవపుట సంపుటి పే 212 పుట 8.

3) అదేపుస్తకం. పేజీలు 411-12 పుట 8.

4) అదేపుస్తకం. 1957 రెండవపుట సంపుటి పే 351. పుట 9.

5) పాల్ లెఫార్గ్యు (1942-1911) ఫ్రెంచి మరియు అంతర్జాతీయ కార్మిక ఉద్యమాలలో క్రియాశీలంగా పాల్గొన్న ప్రసిద్ధుడు. ప్రముఖ మార్క్సిస్టు ప్రచారకుడు. ఫ్రెంచి వర్కర్స్ పార్టీ సంస్థాపక సభ్యుల్లో ఒకరు. మార్క్స్-ఏంగిల్స్‌ల విద్యార్థి, సహచర కామ్రేడ్‌మార్క్స్ కుమార్తె లారాకు భర్త. పుట 10.

6) బండ్ : లిథువేనియా, పోలండ్, రష్యాలకు చెందిన సాధారణ యూదుల కార్మికసంఘం. 1897 అక్టోబర్‌లో విల్నాలో జరిగిన మహాసభలో స్థాపించబడిన యూదుల పెటీ-బూర్జువా వర్గ అవకాశవాద సంస్థ. ఇది ప్రధానంగా యూదుజాతికి చెందిన చేతివృత్తులవారిలో పనిచేసింది. 1898లో జరిగిన రష్యన్ సోషల్ డెమొక్రటిక్ లేబర్ పార్టీ యొక్క ప్రథమ మహాసభలో బండ్ పార్టీలో చేరింది. "ఇది స్వతంత్రంగా యూదు కార్మికవర్గ సమస్యలతో పరిమితమై పనిచేసే స్వచ్ఛందసంస్థ" పార్టీలో చేరిన తర్వాత ఇది రష్యన్ కార్మికవర్గ ఉద్యమంలో జాతీయవాదాన్ని వేర్పాటువాదాన్ని ప్రచారం చేసింది. ఈ బండిస్టుల బూర్జువా-జాతీయ దృక్పథాన్ని లెనిన్ స్థాపించిన ఇస్క్రా పత్రిక పూర్తిగా తిరస్కరించింది. పుట 13.

7) "జాతులకు గల స్వయంనిర్ణయ హక్కు" వి.ఐ.లెనిన్ రచన. రెండు సంపుటాలలో ఎన్నిక చేసిన రచనలు. ఇంగ్లీషు ప్రతి మాస్కో 1958 మొదట సంపుటి - 2వ భాగం - పేజి 318-19. పుట 13.

8) జె.వి. స్టాలిన్ వ్యాసం "జాతి సమస్య-లెనినిజం" ఇంగ్లీషు ప్రతి మాస్కో 1954. రెండో సంపుటి పే. 353. పుట 14.

9) అరక్ చేయ్‌వ్ పాలన, విప్లవ ప్రతిభూతక రాజకీయవాది కౌంట్ అరక్ చేయ్‌వ్. ఈయన పాలన అదుపులేని నిరంకుశ పోలీసురాజ్యంగా సాగింది. యుద్ధ ప్రభువుల నిరంకుశత్వం, క్రూరపాలన 19వ శతాబ్దపు మొదటిపాదంలో రష్యాలో కొనసాగింది. ఇక్కడ స్టాలిన్ ఈ నిరంకుశుడి గురించి ప్రస్తావన చేయడంలో ఉద్దేశం, సోవియట్ భాషాశాస్త్ర పరిస్థితులపై మార్ చేస్తున్న నిరంకుశ దాడుల స్వభావాన్ని తెలియజేయడమే. పుట 22.

10. చాతుర్లక్షణ పరిశీలన : మానవజాతి యొక్క ప్రాచీన భాష ఉచ్చారణ - నాలుగు ధ్వనులైన సార్, బెర్, యాన్, రాంప్ అనే వాటి నుంచి పుట్టాయని మార్ గట్టిగా చెప్పాడు. పుట 24.

11. "ప్రోటో - లాంగ్వేజి" సిద్ధాంతం : ఇది ఇండో-యూరోపియన్ భాషాసూత్రం. దీనిప్రకారం ఒక భాషా కుటుంబంలో "పాటోయస్" (మాండలికాలు) సముదాయం వుంటుందనీ, అవి సాధారణ ప్రాచీన "మూలభాష" నుంచి వేరుపడి వుంటాయని చెబుతుంది. ఉదాహరణకు : ఆధునిక ఇటాలియన్, ఫ్రెంచి, స్పానిష్, పోర్చుగీసు, రుమేనియన్ భాషలు లాటిన్ భాష నుంచి వచ్చిన సోదరభాషలు. కాని మూలంలోకి వెళ్తే అవి వివిధ మాండలికాలు మాత్రమే. ఆధునిక మాండలికాలకు లేక భాషలలో వేటికీ ఒక మూలభాష (Parent Language) వున్నదని చెప్పడానికి ఎటువంటి ఆధారాలు లేవు. కనుక ఇండో-యూరోపియన్ పండితులు ఒక ఊహాజనిత 'మూలభాష' భావనను సృష్టించారు. ఇలా రూపొందించడంలో వారి ముఖ్య ఉద్దేశమేమిటంటే, ఉచ్చారణ మార్పులకు సంబంధించిన నియమాలను వివరించడానికి ఒక సదుపాయాన్ని సాధించడమే. కాని సత్యాన్ని ఆవిష్కరించడానికి ఇది సరైన మార్గం కాదు. పుట 24.

12. కారల్ మార్క్స్-ఫ్రెడరిక్ ఏంగిల్స్ 'రచనలు' జర్మన్ ప్రతి. బెర్లిన్ 1958. మూడవ సంపుటి పేజి 432 మరియు 30. పుట 26.

కొన్ని పదాల అనువాదాలు

Jargon	-	అపభ్రంశమైన భాష
Superstructure	-	కట్టడం
Clans	-	గణాలు
Cognition	-	గ్రహణశక్తి
Four Elements Analysis	-	చాతుర్లక్షణ పరిశీలన
Nationalities	-	జాతులు
National Languages	-	జాతీయ భాషలు
Nationalist in Form	-	జాతీయ స్వరూపం
Huckster Jargon	-	తట్టబేరగాడికేకల్లాంటి అపభ్రంశభాష
Tribes	-	తెగలు
Rules of Inflexion	-	పదపరిచ్ఛేదం
Morphology, Syntax	-	పదాలకూర్పును నిర్ణయించే సూత్రాలు
Expression	-	పదప్రయోగం
Foundation	-	పునాది
Thesis	-	ప్రతిపాదన
Mannerisms	-	ప్రత్యేక అలవాట్లు
Local Tongues	-	ప్రాంతీయ ఉచ్చారణలు
Theory of Crossing of Languages	-	భాషలు సంకరమౌతాయనే సిద్ధాంతం
Dialects	-	మాండలికాలు
Fundamental Word Fund		
Basic Word Fund	-	మూల సంపద
Vulgar Expressions	-	మోటు పదప్రయోగాలు
Accent	-	యాస
Wind Bags	-	వదరుబోతులు
Salon	-	విలాసగృహం
Semantics Semasiol	-	శబ్దార్థశాస్త్రం (అంటే మాటల అర్థం ఎలా మారుతూ వచ్చిందో తెలియపర్చే శాస్త్రం)
Stylistics	-	శైలిగతిశాస్త్రం
Social Phenomena	-	సామాజిక దృగ్విషయం
Formula	-	సూత్రం
Socialist in Content	-	సోషలిస్టు స్వభావం

మార్క్సిజమూ-భాషాశాస్త్ర సమస్యలు

రచన : జె.వి. స్టాలిన్

తెలుగులో ఈ పుస్తకాన్ని మొదటగా విశాలాంధ్ర ప్రచురణాలయం జులై 1953లో ప్రచురించింది. అప్పటి ఇంగ్లీషు మూలాన్ని అనువదించినవారు కే.శే. కాట్రగడ్డ రాజగోపాలరావుగారు. 1976లో పీకింగ్‌లోని విదేశీ భాషల ప్రెస్సు ప్రచురించిన ఇంగ్లీషు మూలం ఆధారంగా పై అనువాదానికి స్వల్ప సవరణలు చేసి ప్రచురిస్తున్నాం.

జనసాహితి ప్రచురణ సంఖ్య : 77

మొదటి ముద్రణ : 29 ఆగస్టు 2002 (తెలుగు భాషాదినోత్సవం)

ప్రతులు : 1000

వెల : రూ. 15/-

ISBN No. : 81-85682-43-7

ముద్రణ : డ్యూ కంప్యూటరైజ్డ్ ప్రింటింగ్ సెంటర్, గుంటూరు. ఫోన్ : 235161.

జనసాహితి రజతోత్సవ సంవత్సర (1978-2002) ప్రచురణ-1

(గడ్డిపాటి కోటేశ్వరరావుగారి సహకారంతో)

ప్రతులకు :

మైత్రీ బుక్‌హౌస్, విజయవాడ.

విశాలాంధ్ర, ప్రజాశక్తి శాఖలలో..

ఇతర వివరములకు :

కొత్తపల్లి రవిబాబు,

జనసాహితి,

ఐతానగరం, తెనాలి.

ఫోన్ : (08644) 222

ACC NO. 96624

జనసాహితి ప్రచురణలు

1.	పరిణామ శాస్త్రం - ప్రథమ పాఠాలు - ఆర్కే (మూడవ ముద్రణ)	రూ. 6-00
2.	జనం పాటలు	రూ. 15-00
3.	శ్రీకాకుళం (కథాకావ్యం) - ఛాయరాజ్	రూ. 12-00
4.	నా నెత్తురు వృధాకాదు (భగత్ సింగ్ రచనలు) సంపాదకుడు : నిర్మలానంద (రెండవ ముద్రణ) సాధారణ ప్రతి	రూ. 25-00
	గ్రంధాలయ ప్రతి	రూ. 40-00
5.	కొడవటిగంటి కుటుంబరావు 'బుద్ధికొలతవాదం' - ఒక పరిశీలన - డా॥ బి. సూర్యనారాయణరెడ్డి	రూ. 4-00
6.	అందాల పోటీలు - విమర్శనాత్మక విశ్లేషణ (రెండవ ముద్రణ - డా॥ బి. సూర్యనారాయణరెడ్డి	రూ. 3-00
7.	సాహిత్యం - సౌందర్యం - డా॥ బి.సూర్యసాగర్ సాధారణ ప్రతి	రూ. 25-00
	గ్రంధాలయ ప్రతి	రూ. 40-00
8.	చిత్త ప్రసాద్ కోసం	రూ. 3-50
9.	మహా సంకల్పం (జనసాహితి రచయితల కవితా సంకలనం)	రూ. 5-00
10.	ఎరుపెక్కిన వెన్నెల (జనసాహితి కథల సంకలనం)	రూ. 4-00
11.	అయోధ్యలో రావణకాష్టం (4వ ముద్రణ)	రూ. 15-00
12.	సాంస్కృతిక సామ్రాజ్యవాదం (అఖిల భారత నదన్ను పత్రాలు) - సంపాదకుడు : కొత్తపల్లి రవిబాబు సాధారణ ప్రతి	రూ. 25-00
	గ్రంధాలయ ప్రతి	రూ. 40-00
13.	ఆంక్షలూ - నిషేధాలు (మొదటి భాగం)సంకలనం: కొత్తపల్లి రవిబాబు	రూ. 25-00
14.	మార్క్సిస్టు సాహిత్య సిద్ధాంతం-ఒక పరిశీలన - సారధి	రూ. 6-00
15.	కట్టు బానిస (నాటిక) - మహాశ్వేతాదేవి-అనువాదం:కొత్తపల్లి రవిబాబు	రూ. 8-00
16.	భారత్ - పాక్ మైత్రికి మెట్టు / ఉమ్మడి క్రికెట్టు జట్టు	రూ. 2-00
17.	దర్శని (కావ్యం) - ఛాయరాజ్	రూ. 10-00
18.	మాతృభాష : సంస్కృతి - ప్రజా సాహిత్యోద్యమం	రూ. 2-00
19.	స్త్రీల జీవిత నమూనాలు (బీజింగ్ మహిళా నదన్ను నందర్భంగా) కాత్యాయనీ విద్మహే, జ్యోతిరాణీ, శోభ, డా॥ బి. సూర్యసాగర్‌ల వ్యాసాలు	రూ. 7-00
20.	కెన్‌సారో వివా కోసం	రూ. 5-00
21.	మన్యం వీరుని పోరుదారి - సంపాదకుడు : నిర్మలానంద	రూ. 15-00
22.	ఆయుధం అమ్మ (కవితా సంపుటి) - బి. రామానాయుడు	రూ. 15-00
23.	జాషువా కవితాతత్వం (వ్యాస సంపుటి) - సంపాదకుడు : నిర్మలానంద	రూ. 10-00
24.	మహాశ్వేతాదేవి కొన్ని నవలలు, కథలు - ఒక పరిశీలన - వి. ఎస్. నాగరాజు	రూ. 7-00

ప్రతులకు :

మైత్రి బుక్ హౌస్, మసీదు వీధి, కారల్ మార్క్స్ రోడ్, విజయవాడ - 520 002.

A PUBLICATION OF JANA SAHITHI (A.P)